# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శనివారం 7 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 34 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## ఛాంపియన్ కుర్రోళ్లు

అండర్ 19 వరల్డ్ కప్ సాధించిన్రు • సూర్యవంశీ పరుగుల సునామీ



12

## ఐరాస ఏఐ కమిటీలో ఐఐటీ ప్రొఫెసర్



2

కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారు..

## పేదలందరికీ ఇండ్లిస్తం

మీరు మా వాళ్లను గెలిపిస్తే నేను అభివృద్ధి చేసి చూపిస్త

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఫిబ్రవరి 6(మనం బ్యూరో): 'గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను' అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలో ఆయన రోడ్ షో నిర్వహించారు.

**మాయ మాటలు నమ్మొద్దు..**

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, ...మిగతా 2లో



## అన్ని మున్సిపాలిటీలూ గెలుస్తం



### నిజామాబాద్ ప్రజలు మాకే పట్టం కడతారు

మోడీ 3 సార్లు ప్రధానమంత్రి అయినా.. ఇందూరు స్మార్ట్ సిటీ కాలే

కల్వకుంట్ల కిషన్ రావుగా కిషన్ రెడ్డి రూపాంతరం

బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓటేస్తే ఒరిగేదేమీ లేదు

నిజామాబాద్ ఎన్నికల సభలో సీఎం రేవంత్

నిజామాబాద్, ఫిబ్రవరి 6: నిజామాబాద్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని.. దాంతో నగర కార్పొరేషన్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ రూరల్లో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుంది. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది. ధర్మపురి అర్వింద్ ను ఎంపీగా రెండు సార్లు గెలిపించినా.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోడీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. ...మిగతా 2లో



## కుటుంబ అవసరాలు తీర్చే కొత్త పథకం

పేదరికంలో ఉన్న వారిని బయటకు తీసుకొచ్చేందుకే ఈ స్కీమ్ అని తెలిపిన మంత్రి సీతక్క

హైదరాబాద్, ఫిబ్రవరి 6: కేరళ రాష్ట్రంలో అమలు చేసిన కుటుంబశ్రీ మోడల్ను అనుసరించి.. తెలంగాణ లో కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ పథకం ద్వారా అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్నారు. తెలంగాణలో పేదరికాన్ని ...మిగతా 2లో

## మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి

స్పీకర్కు 'సుప్రీం' ఆదేశం

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి 6(మనం,ప్రత్యేకప్రతినిధి): తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. గత విచారణ తర్వాత జరిగిన పరిణామాలను సుప్రీంకోర్టుకు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వివరించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి ...మిగతా 2లో

## మనదే పైచేయి కావాలె

90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రత్యర్థి పార్టీలను దెబ్బ కొట్టాల్సిందే

సీఎం రేవంత్తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుంటంతో అధికార కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రచారానికి కేవలం మూడు రోజులే గడువు మిగిలి ఉండటంతో అభ్యర్థులను అప్రమత్తం చేస్తోంది. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను 'చే'జిక్కించుకోవాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. త్వరలో జరుగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహం, నేతల మధ్య సమన్వయం తదితర అంశాలపై రేవంత్, భట్టి చర్చలు జరిపినట్లు సమాచారం. ఇదే అంశంపై ఇటీవల సీఎం రేవంత్ మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా జిల్లాలకు ఇన్చార్జిలుగా నియమించిన మంత్రులంతా వెంటనే జిల్లాలకు ...మిగతా 2లో

## గులాబీ కోటలో గుబులు

కేసీఆర్ విచారణతో 'కారు'లో కలవరం

పార్టీ శ్రేణుల్లో ట్యాపింగ్ టెంపరేచర్

ఎలక్టోరల్ బాండ్లపై సిట్ రహస్య దర్యాప్తు

పార్టీకి కప్పం కట్టిన వారిలోనూ కలవరం

సిట్ చర్యలపై పార్టీలో చర్చోపచర్చలు



హైదరాబాద్,ఫిబ్రవరి 6(మనం,ప్రత్యేక ప్రతినిధి): ఫోన్ట్యాపింగ్ కేసులో నిందితుల వాంగ్మూలాలన్నీ గులాబీ కోటవైపే చూపిస్తున్నాయి. ట్యాపింగ్ వ్యవహారంలో ఇంతకాలం గులాబీ నేతల పేర్లు వినిపించాయి. తాజాగా ఈ కేసులో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్రావు, పార్టీ ట్రబుల్ షూటర్ హరీష్రావులను సిట్ విచారించిన విషయం విదితమే. గులాబీ వనంలో ఒక్కసారిగా ట్యాపింగ్ మంటలు చెలరేగడంతో ఆ పార్టీలోని నేతలలో కలవరం మొదలైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ తదుపరి చేపట్టే చర్యలపై చర్చసాగుతోంది. ఈ కేసులో ...మిగతా 2లో

## బీజేపీకి జనసేన షాక్

కమలం అభ్యర్థులకు పవన్ ప్రచారం రద్దు

336 వార్డుల్లో సొంతంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటన

2

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

కాంగ్రెస్, బీఆర్ఎస్ మమ్మల్ని చూసి భయపడుతున్నయ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

2

## ట్రంప్ నోబెల్కు అనర్హుడు



ఆయన బలవంతంగా అంతర్జాతీయ సంస్థలను అస్థిరపరుస్తున్నరు

డొనాల్డ్ను నోబెల్ బహుమతికి నామినేట్ చేయాలన్న ప్రతిపాదనను తిరస్కరిస్తూ పోలండ్

వాషింగ్టన్, ఫిబ్రవరి 6: అమెరికాకు మరో మిత్ర దేశం షాకిచ్చింది. అగ్రరాజ్య సూచనలను పట్టించుకోలేదు సరికదా.. తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదంటూ చురకలంటించింది. అధ్యక్షుడు డొనాల్ ట్రంపును నోబెల్ బహుమతికి నామినేట్ చేయడానికి పోలండ్ నిరాకరించడం ఇరుదేశాల మధ్య దౌత్య వివాదానికి దారితీసింది. ఈ పరిణామాలను అగ్రరాజ్య దౌత్యవేత్త తీవ్రంగా ఖండించగా.. పోలండ్ ప్రధాని ఘాటుగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే.. మధ్యప్రాచ్యంలో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేలా చేసినందుకు గానూ.. వచ్చే ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును నామినేట్ చేయాలని అమెరికా, ఇజ్రాయెల్ నుంచి పోలండ్ ...మిగతా 2లో

## పాక్‌లో పెరుగుతున్న మ్యాన్‌హోల్ చోరీలు

## డ్రైనేజీ మూతలమ్మి ఆకలి తీర్చుకుంటున్న పౌరులు



విస్మయకర విషయం వెల్లడించిన పంజాబ్ సీఎం మరియం నవాజ్



ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6: ఆర్థిక అనిశ్చితులతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్ను 'మ్యాన్ హోల్' సమస్య వేధిస్తోంది. మ్యాన్హోల్ మూతలు ఇలా అమర్చగానే.. అలా మాయమవుతున్నాయి. దాంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేలా అక్కడి పంజాబ్ ప్రభుత్వం కొత్త చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియం నవాజ్ మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. పాక్‌లో నెలకొన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ మ్యాన్హోల్ మూతలు దొంగతనానికి గురవుతున్నాయి. ఆ ఇనుపమూతలు ...మిగతా 2లో

## ఐరాస కంట్రిబ్యూషన్ రూ.317 కోట్లు చెల్లించిన భారత్

న్యూయార్క్, ఫిబ్రవరి 6: ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ బడ్జెట్కు భారత్ తన వంతుగా రూ.317 కోట్లను చెల్లించింది. ఈ చెల్లింపును ఈ నెల 3వ తేదీ నాటికి పూర్తి చేయడంతో సకాలంలో నిధులు అందించిన 47 సభ్య దేశాల గౌరవ జాబితాలో భారత్ చోటు సంపాదించుకుంది. సాధారణ బడ్జెట్ కాంట్రిబ్యూషన్ను సమయానికి చెల్లించే దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంటోందని ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ప్రశంసించారు.

## భారతీయులు నగరాన్ని ఆక్రమించారు

టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగర కౌన్సిల్ సమావేశంలో స్థానిక నేతలు

భారతీయుల పట్ల వివక్షాపూరిత వ్యాఖ్యలు

టెక్సాస్, ఫిబ్రవరి 6: అమెరికాలో టెక్సాస్ రాష్ట్రంలో జరిగిన ఓ సమావేశంలో అక్కడి భారతీయులు వివక్షకు గురవడం చర్చనీయాంశమైంది. హెచ్-1బీ వీసా దారులు తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఫ్రిస్కో నగరంలోని కౌన్సిల్ సమావేశంలో అక్కడి సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. అయితే, దీనికి హాజరైన భారతీయులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానిక పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. వాటి ప్రకారం.. ఫ్రిస్కో నగరంలో భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమావేశంలో ...మిగతా 2లో



# డ్రైనేజీ మూతలమ్మి ఆకలి తీర్చుకుంటున్న పౌరులు

(మొదటి పేజీ తరువాయి)

కనీసం 30కేజీల వరకు బరువు ఉంటాయి. వాటిని స్క్రాప్ మార్కెట్లో అమ్ముకొని అవసరాలు తీర్చుకుంటున్నారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ మూత లేకపోవడం వల్ల పంజాబ్ రాజధాని లాహోర్లో ఒక మ్యాన్హోల్లో పడి.. ఓ తల్లీకుమార్తె ప్రాణాలు కోల్పోయారు. మరో ఘటనలో ఒక చిన్నారిగా అందులో పడిపోయారు. అయితే ఆ చిన్నారిని సహాయసిబ్బంది కాపాడారు. వీటితో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవడంతో.. సీరియస్గా స్పందించింది. మరియం నవాజ్ మాట్లాడుతూ.. ''ఉదయం మేం మ్యాన్ హోల్స్ మూతలు వేస్తున్నాం. రాత్రికల్లా అవి మాయమవుతున్నాయి. వాటిని దొంగలించకండి. అలా దొంగలించిన వాటిని అమ్మడం కానీ.. కొనడం కానీ చేసేవారికి ఏడాది నుంచి 10 ఏళ్ల జైలు శిక్షపడుతుంది. వాటిల్లో పడి ఎవరైనా మరణిస్తే.. బాధ్యులకు పదేళ్ల జైలు శిక్ష, 50 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించేలా చట్టంలో మార్పులు తెచ్చాం' అని ఆమె వెల్లడించారు. ఇదిలా ఉంటే.. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం.. 45 శాతం మంది పాక్ పౌరులు పేదరికంలో జీవిస్తున్నారు. 16.5 శాతం మంది దుర్భర పేదరికంలో మగ్గుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది.

# అన్ని మున్సిపాలిటీలూ గెలుస్తాం



(మొదటి పేజీ తరువాయి)

నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్ లకు ఈ ఎన్నికల్లో ఓటు వేస్తే ఒరిగేది ఏమీ లేదని అన్నారు.

**కిషన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు..**

అంతకు ముందు 'ప్రజా పాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్దిపూర్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఆయన అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. బీజేపీ, బీఆర్ఎస్‌దీ ఫెవికాల్ బంధమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓటు వేస్తే మూసీలో వేసినట్లేనని చెప్పారు. కేసీఆర్ ను కిషన్ రెడ్డే కాపాడుతున్నాడని కీలక వ్యాఖ్యలు చేశారు. కల్వకుంట్ల కిషన్ రావుగా కిషన్ రెడ్డి మారాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దత్తపుత్రుడు కిషన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వని బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు.

## సౌమ్య కుటుంబానికి రూ. కోటి చెక్కు అందజేత

ఇటీవల విధి నిర్వహణలో మరణించిన తెలంగాణ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి సాయం అందజేసింది. దీంతోపాటు, గత సంవత్సరం అక్టోబరు డ్యూటీ చేస్తుండగా దుండగుల చేతిలో కత్తి పోటుకి గురై మృత్యువాత పడిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్-గ్రేషియా ఇచ్చారు. ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నిజామాబాద్లో ఆ కుటుంబాలకు స్వయంగా అందజేశారు.

నిజామాబాద్లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో ఢీకొట్టారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్లో సౌమ్యకు చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం విదితమే.

# భారతీయులు నగరాన్ని ఆక్రమించారు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడేందుకు రావాలని సోషల్ మీడియా కన్జర్వేటివ్ ఇన్ఫ్లూయెన్సర్లు కైలీ కాంబెల్, మార్క్ పలాసియానోలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొందరు వ్యక్తులు యూఎస్కు మద్దతుగా ఉండే టోపీలు, మాస్కులతో పాల్గొన్నారు. వారు హెచ్-1బీ వీసాకు, ఇక్కడి భారతీయులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్క్ పలాసియానో మాట్లాడుతూ.. ఇక్కడ భారతీయుల జనాభా పెరగడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇక్కడ వీసాల జారీలో మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. త్వరలో ఈ ప్రాంతం మొత్తం భారతీయులతో నిండిపోతుందని.. ఇప్పటికైనా అమెరికన్లు మేలుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన అమెరికన్ల ఉద్యోగాలను లాక్కొనే వీసా విధానానికి తాను, తన మద్దతుదారులు ఎప్పటికీ వ్యతిరేకమేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

**ఇరాన్తో చర్చలు విఫలమైతే.. బలప్రయోగానికి కూడా వెనుకాడం: అమెరికా**

ఈ వివక్షపూరిత వ్యాఖ్యలను సమావేశంలో పాల్గొన్న అనేకమంది ఇండో- అమెరికన్లు (ఖుఛీజ్చీు-అర్ఖ్ఘుటజీఛ్చిుఒట) తీవ్రంగా ఖండించారు. హెచ్-1బీ వీసాల జారీలో జరుగుతున్న మోసాలను తాము వ్యతిరేకిస్తామని.. అయితే, ఇందుకు ఇక్కడి భారతీయులపై ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టారు. తాము ఇక్కడ జీవించడం వల్ల ఈ ప్రాంతానికి కూడా ప్రయోజనకరమని స్పష్టంచేశారు. నగరంలో నివసించే భారతీయులకు ఫ్రిస్కో మేయర్ జెఫ్ చెనీ మద్దతుగా నిలిచారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు

**హైదరాబాద్, ఫ్రిబవరి 6:** రాష్ట్రంలో 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీ విజయం సాధిస్తే పెండింగ్లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్చార్జిలు అశోక్ పర్ణామి, రేఖా శర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీజేపీని చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# మనదే పైచేయి కావాలె

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లాలని ఆదేశించారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో భట్టి సీఎంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మరోవైపు, ఇప్పటికే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన మంత్రులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

అంతేకాకుండా వార్డులు, చైర్మన్లకు పోటీ పడుతున్న అభ్యర్థులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళుతున్నారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ మద్దతిచ్చిన అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో గెలుపొందిన ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు ఎప్పటికప్పుడు పై ఎత్తులు వేస్తూ ఎన్నికలలో విజయం సాధించే వ్యూహాలను రూపొందిస్తున్నారు.

పీసీసీ నిర్వహించిన సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 90 శాతానికి పైగా విజయం సాధించే అవకాశాలు ఉన్నట్లు వెల్లడైన నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# కుటుంబ అవసరాలు తీర్చే కొత్త పథకం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్కప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి.. అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు. సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతేకాకుండా.. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ట్రంప్ నోబెల్‌కు అనర్హుడు

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటుకు ప్రతిపాదనలు వచ్చాయి. దీన్ని పోలండ్ స్పీకర్ తిరస్కరించారు. ''బలవంతపు రాజకీయాలు, విధానాలతో ట్రంప్ అంతర్జాతీయ సంస్థలను అస్థిరపరుస్తున్నారు. ఆయన నోబెల్కు అనర్హులు. ఈ ప్రతిపాదనను మేం తిరస్కరిస్తున్నాం' అని పోలండ్ స్పీకర్ తెలిపారు. ఈ చర్యను అమెరికా తీవ్రంగా పరిగణించింది.

దీనిపై పోలండ్లోని అమెరికా దౌత్యవేత్త టామ్ రోజ్ స్పందిస్తూ.. ''ఇది మా అధ్యక్షుడిని అవమానించడమే. దీనివల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. పోలండ్ స్పీకర్‌ను మా దేశంలోకి రానివ్వకుండా బ్లాక్లిస్ట్ చేస్తాం' అని పేర్కొన్నారు. దీనిపై పోలండ్ ప్రధాని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మిత్ర దేశాలు పరస్పరం గౌరవించుకోవాలి. అంతేగానీ ఇలా మాకు పాఠాలు చెప్పే ప్రయత్నం చేయొద్దు. దౌత్య సంబంధాలు ఎలా నిర్వహించాలో మాకు తెలుసు' అని తిరిగి హితవు పలికారు. పెద్ద దేశాలు ట్రంపునకు భయపడుతున్న నేపథ్యంలో చిన్న దేశాలు ఆయనను బేఖాతరు చేయడం, ఆయన ఆదేశాలను లెక్క చేయకపోవడం ఈ సందర్భంగా గమనార్హం.

# బీజేపీకి జనసేన షాక్

## కమలం అభ్యర్థులకు పవన్ ప్రచారం రద్దు

## 336 వార్డుల్లో సొంతంగా పోటీ చేస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, ఫ్రిబవరి 6 (మనం బ్యూరో):** రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరుగనుండగా బీజేపీకి జనసేన షాక్ ఇచ్చింది. బీజేపీ అభ్యర్థుల పక్షాన ప్రచారానికి అంగీకగించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనివార్య కారణాల వల్ల పర్యటన రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈమేరకు మున్సిపల్ ఎన్నికలపై జనసేన కీలక ప్రకటన చేసింది. సొంతంగానే 336 వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి పార్టీ అభ్యర్థులు బీ ఫామ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్‌లను ఆమోదించినట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ పక్షాన పోటీ చేసే అభ్యర్థులకు గాజు గ్లాసును కేటాయించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసైనికులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరింది. ఇక మొత్తం 11 జిల్లాల్లో జనసేన బరిలో దిగుతుండగా అత్యధికంగా కరీంనగర్‌లో 56 మంది పోటీ చేస్తున్నారు. అత్యల్పంగా మహబూబాబాద్‌లో ఐదుగురు పోటీ చేస్తున్నారు.

కాగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కొద్ది రోజుల క్రితం పవన్ కల్యాణ్‌ను కలిసి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున పోటీ చేయాలని కోరడంతో పవన్ అంగీకరించారు. ఈమేరకు ఈనెల 8, 9 తేదీల్లో పవన్ ప్రచారం నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాలతో రద్దయినట్లు జనసేన ప్రకటించడంతో కమలం నేతలు షాక్‌కు గురయ్యారు.

# పేదలందరికీ ఇండ్లిస్తం

(మొదటి పేజీ తరువాయి)

మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?' అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.

**కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారు..**

కేసీఆర్ హయాంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. వారి అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప.. పేదల సంక్షేమానికి కృషి చేయలేదని ధ్వజమెత్తారు. రెండుసార్లు మాయమాటలు చెప్పి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వారి స్వలాభం కోసం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని ఎద్దేవా చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**అందరికీ ఇండ్లిస్తాం**

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

**అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదవారి కష్టం తెలిసిన పెద్ద కొడుకుగా ఇక్కడి వారికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తానని చెప్పుకొచ్చారు. గడిచిన రెండేళ్లలో ఏదులాపురం 5, 6 డివిజన్లలో రూ.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. ఎఫ్సీఐ గోడౌన్ను ఇక్కడ నుంచి తరలిస్తామని మంత్రి చెప్పారు.

**హోరెత్తిన రోడ్ షో..**

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు.

# ఐరాస ఏఐ కమిటీలో ఐఐటీ ప్రొఫెసర్

- **ఢిల్లీలో 19న ఏఐ ఇంటర్నేషనల్ సమ్మిట్**
- **హాజరుకానున్న గుటెర్రెస్**

**న్యూయార్క్, ఫ్రిబవరి 6:** ఢిల్లీ, ఫి అంతర్జాతీయ స్థాయిలో 40 మంది నిపుణులతో కృత్రిమ మేధపై ఐక్యరాజ్యసమితి కొత్తగా ఏర్పాటు చేయనున్న స్వతంత్ర శాస్త్రీయ కమిటీకి ఐఐటీ-మద్రాస్ ప్రొఫెసర్ ఎంపికయ్యారు. ఈ జాబితాలోని నిపుణులను ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ స్వయంగా సిఫార్సు చేశారు. మూడేండ్ల పాటు ఈ కమిటీ కొనసాగుతుంది. ఐఐటీ మద్రాస్లో డేటా సైన్స్, కృత్రిమ మేధ విభాగం, 'సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ ఏఐ' అధిపతిగా ఉన్న బలరామన్ రవీంద్రన్, అమెరికాలో ప్రొఫెసర్ గా పని చేస్తోన్న విపిన్ కుమార్ ఈ జాబితాలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదం తర్వాత నిపుణుల కమిటీ ఆచరణలోకి వస్తుంది. శాస్త్ర విజ్ఞానాన్ని మరింత ముందుకుతీసుకుపోవడానికి ఏఐని ఎలా ఉపయోగించాలో స్వతంత్ర కమిటీ సూచనలు చేస్తుంది.

**ఏఐ సమ్మిట్‌కు గుటెర్రెస్:** కృత్రిమ మేధ (ఏఐ)పై ఈ నెల 19-20 తేదీలలో దిల్లీలో అంతర్జాతీయ శిఖరాగ్ర సభను నిర్వహిస్తున్న భారతదేశాన్ని అభినందిస్తున్నట్లు ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తెలిపారు. తానూ ఆ సభలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

# గులాబీ కోటలో గుబులు

(మొదటి పేజీ తరువాయి)

సిట్ దూకుడుగా వ్యవహరిస్తోండటంతో బీఆర్ఎస్ ప్రధాన నేతల భవితవ్యంపై పార్టీ శ్రేణులలో చర్చనీయాంశమైంది. ఈ కేసులోని కీలక నిందితులు మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు, మాజీ డీసీపీ రాధాకిషన్, భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌రావులు అప్పటి ప్రభుత్వంలోని పెద్దాయన ఆదేశాల మేరకే ట్యాపింగ్ చేశామని వాంగ్మూలాలు ఇచ్చారు. దీంతో గులాబీ కోటలో గులాంగిరి చేసిన పోలీసుల తీరుపై అటు పోలీసుశాఖ ఇటు ప్రతిపక్షాలకు చెందిన రాజకీయ నేతలు మండిపడుతున్న విషయం విదితమే. ముఖ్యంగా గులాబీ బాస్ ఆదేశాలతో ప్రతిపక్షాలను వెంటాడిన తీరుపై అటు న్యాయ నిపుణులు, ఇటు పోలీసు ఉన్నతాధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రతిపక్షాల రహస్యాలను విన్న నాటి అధికార పార్టీకి చెందిన కీలక నేతలపై చర్యలు వేగవంతం చేసేందుకు సిట్ తనదైన శైలిలో పావులు కదుపుతోంది.

**ఏకధాటిగా ఎనిమిదేళ్లు :**

గులాబీ కోటలోని పెద్దలు ఎనిమిదేళ్ల పాటు (2014 నుంచి 2022) వరకు యధేశ్చగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఈక్రమంలో ఎనిమిదేళ్ల వ్యవధిలో దాదాపు 6వేల ఫోన్ నంబర్ల సంభాషణలను చాటుగా విని రికార్డు చేసినట్లు సిట్ గుర్తించింది. పోలీసు చట్టాలలోని లొసుగులను అవకాశంగా మార్చుకుని ముఖ్యంగా మావోయిస్టుల ముసుగులో నాటి ప్రతి పక్ష నేతల, ప్రముఖుల ఫోన్ నంబర్లను ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ విచారణలో వెలుగుచూసింది. కొందరు ఖాకీలు కోవర్టులుగా మార్చుకుని రాజకీయ ప్రత్యర్థులతో పాటు వ్యాపార, జర్నలిస్టుల, న్యాయ నిపుణుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు సిట్ విచారణ చేపట్టడంతో పాటు కీలక ఆధారాలు సేకరించింది. ఇందుకోసం కొందరు ఖాకీలును కోవర్టులుగా మార్చుకుని ట్యాపింగ్ కుట్రలకు తెగబడిన వైనం కుట్రలపై ప్రజలు సైతం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇటీవల కాలంలో చిన్నపాటి హోటల్ వద్ద నలుగురు గుమిగూడితే చాలు ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు ఎవరెవరెవరు జైలుకు వెళతారన్న చర్చసాగుతోంది. ఇందులో భాగంగా ఫలానా నేతలు జైలుకు వెళ్లడం ఖాయమని బెట్టింగ్లు సైతం కాస్తున్నారు. ప్రతిపక్షాలను దెబ్బ కొట్టేందుకు పోలీసులనే నేరుగా రంగంలోకి దింపిన ఘనత గులాబీ పార్టీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఇదే తొలిసారి కావచ్చని రాజకీయ మేధావులు తేల్చిచెబుతున్నారు. కాగా గులాబీ కోటకు కాపుకాసిన ఖాకీల దండు సైతం తమ స్వంత అవసరాలకు ఫోన్ ట్యాపింగ్‌తో బెదిరింపులకు పాల్పడి వందలాది కోట్ల రూపాయాలు వెనకేసినట్లు సిట్ అనుమానించడంతో పాటు ఆ దిశగా విచారణ చేపడుతోంది.

**కప్పం కట్టించారు :**

ఫోన్ ట్యాపింగ్‌ను ఆయుధంగా చేసుకుని వందల కోట్ల రూపాయల కప్పం వసూలు చేసినట్లు సిట్ అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో గులాబీ కోటలో పాలేరు పనిచేసిన పోలీసులు రాష్ట్రంలో రియాల్టర్లను, వ్యాపారులను, హవాల దందా చేసేవారిని వేధింపులకు గురిచేసి ఎలక్ట్రోరల్ బాండ్లకు పెద్ద ఎత్తున నగదు వసూలు చేసిన వైనంపై సిట్ రహస్యంగా విచారణ చేపడుతోంది. అలాగే 2018 ఎన్నికలు, దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికలు, 2023 ఎన్నికల్లో పట్టుబడిన నగదులో కొంత మొత్తాలు టీఆర్ఎస్ పార్టీకి తరలించినట్లు ఈ కేసులోని నిందితులు వాంగ్మూలంలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 8 సార్లు టాస్క్ ఫోర్స్ వాహనాల్లో డబ్బులు తరలించినట్లు సిట్ పోలీసుల ఎదుట అంగీకరించారు. అప్పట్లో ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన వారిపై బెదిరింపులకు పాల్పడి ఒక పార్టీకి డబ్బులను (ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో ) సమకూర్చినట్లు సిట్ దర్యాప్తు చేపడుతోంది. ఈ క్రమంలో 2023 ఎన్నికల సమయంలోనూ నగదు పట్టివేత కోసం కొందరు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన సిబ్బందిని వినియోగించిన అంశంపై సిట్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కాగా గతంలో జరిగిన ఉప ఎన్నికల సమయంలో 8 సార్లు పట్టుకున్న డబ్బు మొత్తం ప్రతిపక్షాలకు చెందినదేనని విచారణలో ఈ కేసులోని నిందితులు చెప్పారు. 2018లో శేరిలింగంపల్లి టీడీపీ అభ్యర్థి భవ్య సిమెంట్ ఆనంద్ ప్రసాద్ నగదు ప్యారడైజ్ వద్ద రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. 2020 దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో అప్పటి బీజేపీ నేత,ప్రస్తుత ఎంపీ రఘునందన్ రావు, ఆయన బంధువులు నుంచి రూ. కోటి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ముడుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహచరుల నుంచిరూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నామని రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సిట్ పోలీసులు పేర్కొన్నారు.

**ఎవరినీ వదల్లేదు :**

ట్యాపింగ్ పేరిట వేధింపుల తాళలేక గులాబీ కోటకు కప్పం కట్టిన వాళ్లల్లో బడా బిల్డర్లు, జ్యువెలరీ దుకాణాల యజమానులు, రియల్టర్లతో పాటు హవాలా వ్యాపారులూ ఉన్నట్టు సిట్ గుర్తించింది. పార్టీకి విరాళాలు సేకరించినట్లు ఈ కేసులోని నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఎవరి నుంచి ఎంత వసూలు చేశారన్న నివేదికను తయారు చేసేందుకు సిట్ సమాయత్తమౌతోంది. వెరసి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్లు సమకూర్చిన మాజీ పోలీసు అధికారులు, అప్పటి టాస్క్‌ఫోర్స్, ఎస్‌ఓటీ సిబ్బందినీ సిట్ విచారిస్తూ వారి నుంచి వాంగ్మూలాలు సేకరిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎలక్ట్రోరల్ బాండ్లకు సంబంధించి దాదాపు 47మంది నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**9 మంది మావోయిస్టులు మృతి**

**మృతులలో ఇద్దరు మహిళలు**

**తెలంగాణకు చెందిన ప్రముఖ మావో మృతి**

**ఇద్దరు జవాన్లకు గాయాలు...ఒకరి మృతి**

**హైదరాబాద్,ఫ్రిబవరి 6(మనం,ప్రత్యేక ప్రతినిధి):** ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని అత్యంత దట్టమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలకు,మావోలకు మధ్య జరిగిన కాల్పులో 9మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బలగాలు పేర్కొంటున్నాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన క్రమంలో భద్రతా దళాలకు.. మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరువురి మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు మరణించినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత రెండు రోజులుగా నారాయణ్‌పూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి.కాగా ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన ప్రముఖ మావోయిస్టు నేత సైతం ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

**ఐదు మృతదేహాలు:**

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటనా స్థలం నుంచి ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్ స్థలంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యాలను పోలీసులు గుర్తించారు.

# మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఈక్రమంలో బీఆర్ఎస్ తరఫున న్యాయవాది మోహిత్‌రావు తన వాదనలు వినిపించారు. మిగిలిన రెండు కేసుల్లోనూ స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. వారిని విచారించడానికి ఏమీ లేదని తెలిపారు. ఒకరు బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేశారని, మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని వాదించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు ప్రచారం చేశారని వివరించారు. ఇప్పుడేమో అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు చెబుతున్నారని పేర్కొన్నారు.

**'పుర'పోరు నేపథ్యంలో..**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని.. ఈ పిటిషన్లపై విచారణకు మార్చి మధ్య వరకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. దీనికి బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలుత నాలుగు వారాల్లో విచారణను పూర్తి చేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ సాకులు చెబుతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం మూడు వారాల సమయం మాత్రమే ఇస్తూ విచారణను వాయిదా వేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ పాటిస్తారని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. మూడు వారాల తర్వాత మళ్లీ విచారణ చేపడతామని పేర్కొంది. స్పీకర్ పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తామని వెల్లడించింది.

**విచారణ వాయిదా:**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ సందర్భంగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది.

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అయితే ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్‌కు తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# 75 బిలియన్ డాలర్లకు కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ

## హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారడంతో పెరిగిన గిఫ్టింగ్ కల్చర్

## హైటెక్స్‌లో క్వెస్ట్ ఏసియా గిఫ్టింగ్ ఎగ్జిబిషన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 6(మనం బ్యూరో):** దేశ వ్యాప్తంగా కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ వేగంగా వృద్ధి చెందుతోందనీ, ఈ రంగం మొత్తం విలువ యేటా 75 బిలియన్ డాలర్లకు చేరుకుందని అరబిందో ఫార్మా అసోసియేట్ ప్రసిడెంట్ డా.కె.సురేష్ కుమార్ అన్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 'క్వెస్ట్ ఏసియా' పేరుతో శుక్రవారం గిఫ్టింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సురేష్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ గిఫ్టింగ్ ఇండస్ట్రీ వచ్చే రెండేళ్లలో 90 బిలియన్ డాలర్లకు చెందుతుందన్నారు. హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారిన నేపథ్యంలో కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ పాతుకుపోయిందన్నారు. రాష్ట్రంలో 500కు పైగా సాఫ్ట్‌వేర్, ఐటీ కంపెనీలు, 2400కు పైగా ఫార్మా కంపెనీలు, ల్యాబ్‌లు, బ్యాంకింగ్, మల్టీనేషనల్ కంపెనీలు ఉండటంతో ఈ రంగం వేల కోట్ల బిజినెస్‌గా మారిందనీ ఫలితంగా గిఫ్టింగ్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు.

ఎక్సో గేలక్సియా ఫౌండర్ డైరెక్టర్ రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ ఈనెల 8 వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గిఫ్టింగ్ ఐటమ్స్, స్టేషనరీ, హోం డెకోర్, టెక్నాలజీ హ్యాండీక్రాఫ్ట్స్ ఈ ప్రదర్శనలో కొలువుదీరాయనీ, అత్యంత తక్కువ ధర నుంచి ఖరీదైన వస్తువుల వరకు ఈ ఎగ్జిబిషన్‌లో అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో జీఏసీఎస్ ప్రసిడెంట్ ప్రవీణ్ ఉపాధ్యాయ్, శ్రీకాంత్‌తో పాటు ఎక్స్ గెలాక్సియా ప్రతినిధులు దేవ్ పాల్గొన్నారు.

# తిట్ల ట్రాప్‌లో పడొద్దు

### బీఆర్ఎస్ నేతలు..ప్రజా సమస్యలపై పోరాడండి

### మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చాలని సూచన

### తెలంగాణ నీళ్లను.. రేవంత్ పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తుండ్రు? : కేటీఆర్

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, ఆయన పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు చిక్కుకోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రజల అసలు సమస్యల నుంచి చర్చను పక్కదోవ పట్టించేందుకే రేవంత్ రెడ్డి దూషణల పర్వాన్ని ఎంచుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు, తెలంగాణ ప్రజలకు ఆయన ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతులపై చర్చ జరగాల్సి ఉండగా... సీఎం రేవంత్ తన 'బూతు పురాణం'తో చర్చను నీరుగారుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్‌పై చేస్తున్న దాడిని తెలంగాణ పోరాట చరిత్రపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. 'పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన శిల్పి కేసీఆర్. ఆయన ఏనాడూ బిరుదుల కోసం పాకులాడలేదు. ప్రజల సంక్షేమమే ఆయనకు అసలైన సత్కారం' అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని, ఈ నమ్మకద్రోహంపైనే మన పోరాటం ఉండాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 'ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడిన రైతుల కష్టాలు, రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారుల చేతిలో నలిగిపోతున్న అన్నదాతల ఆవేదనపై ప్రభుత్వాన్ని నిలదీయండి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, గురుకులాల్లో విషాహారంతో చిన్నారులు పడుతున్న బాధలకు బాధ్యులెవరని గల్లా పట్టి అడగండి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. డీఏలు, పీఆర్సీ ఊసే లేక ఉద్యోగులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక వృద్ధులు పడుతున్న మనోవేదనకు బీఆర్ఎస్ గొంతుకగా నిలవాలని ఆయన సూచించారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఒక 'కోవర్టు'లా వ్యవహరిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కేటీఆర్ తన లేఖలో కోరారు. ఇది తెలంగాణకు పట్టిన గ్రహణ కాలమని, ఈ చీకటిని తరిమికొట్టే బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.



## జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక ఉపేందర్ రెడ్డి

**రంగారెడ్డి ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణా పురం కాలనీ వాసి వినోద్ కుమార్ రంగారెడ్డి జిల్లా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ గా స్వచ్ఛంద పదవి విరమణ చేసిన వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించినచిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం డైరెక్టర్ మాలే శ్రీమన్నారాయణ, ముప్పిడి లింగ స్వామి గౌడ్, రామకృష్ణ, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా బిజెపి మున్సిపల్ ఎన్నికల ప్రచారం

## రోడ్డు షోలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**షాద్ నగర్, ఫిబ్రవరి 6(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కేంద్ర పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో రోడ్డు షోలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ,, మున్సిపల్ ఎన్నికలు ఎంతో కీలకమైనవని రాబోయే ప్రభుత్వాన్ని నిర్ణయించాల్సిన బాధ్యత ఓటర్లదేనన్నారు . దేశాన్ని కేంద్రం ముందుకు నడిపిస్తుందని ప్రధానమంత్రి మోడీ ప్రజలందరినీ దృష్టిలో ఉంచుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమీ లేదు.తెలంగాణ త్యాగాలు చేసి ప్రాణాలు కోల్పోయి తెచ్చుకున్న తర్వాత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంతోమంది ఆశించారు కానీ ఆశించిన విధంగా ఎక్కడ అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు ఉండి తన సొంత వాళ్లకు ఏ పదవులు ఇవ్వాలో ఆలోచించాడు కానీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు రాష్ట్ర అభివృద్ధి గురించి మరిచి ప్రజలు తన బానిసల్లాగా ఉండాలని కోరారు. అవినీతి విషయంలో వీరిని మించిన వారే లేరన్నారు . అసెంబ్లీ ఎన్నికలలో కుటుంబ పాలన దుర్మార్గ, అహంకారపు మాటలు విన్న ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి చర్మగీతం పాడారు. దుర్మార్గపు పాలన ఓడిపోయింది అనే లోపే మరో పార్టీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలో వచ్చి అదే బాటలో నడుస్తుందని చెప్పుకొచ్చారు. ఈ దేశానికి పట్టిన పీడ కాంగ్రెస్ పార్టీ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా నడుస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం పక్కనపెట్టి దోచుకోవడంలో ముందుచూపుందన్నారు. ఈ దుర్మార్గపు పాలన అంతం కావాలంటే ప్రజలు ఇప్పటికైనా మేల్కొని ఈ మున్సిపల్ ఎలక్షన్లలో బిజెపి కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రోడ్ షోకు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి దేపల్లె అశోక్ కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ విజయకుమార్, అడ్వకేట్ మనోహర్ రెడ్డి లతోపాటు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# సిరిసిల్లలో ఫ్లాగ్ మార్చ్

- ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి
- ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్నసిరిసిల్ల, ఫిబ్రవరి 6(మనం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ......ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని,ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ, శ్రీనివాస్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు శ్రీకాంత్, ఉపేంద్రచారి,రాజు,దిలీప్, రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, వీనితా రెడ్డి, జునైద్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కర్మన్ఘాట్లో సినీ నటి శ్రీలీల సందడి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** కర్మన్‌ఘాట్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్ను ప్రారంభించారు. అనంతరం షాపింగ్ మాల్లోని పట్టు, ఫ్యాన్సీ చీరల విభాగాలు, మహిళలు, పురుషులు, పిల్లల కోసం ఏర్పాటు చేసిన వస్త్ర విభాగాలను పరిశీలించి సందడి చేశారు.ఈ స్టోర్లో ఫ్యాన్సీ, కంచి, ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు ఆధునిక కలెక్షన్లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఈ నెల 9 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి6(మనం ప్రతినిధి):** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఎన్నికల నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**షాద్ నగర్ ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో చటాన్ పల్లి రైల్వే గేట్ వద్ద భారీ బందోబస్తుతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి2 కార్లు,2ఆటోలు 6 బైకులు మొత్తం పది కేసులు నమోదు చేయడమైందని సీఐ తెలిపారు.

# ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించండి

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**చేవెళ్ల, ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** రాష్ట్రంలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి , జనార్ధన్ రెడ్డి, నగర మేయర్ రామ్ మోహన్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి భీమ్ భరత్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# విద్యా , వైద్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా మారాలి

- పేదలకూ ధనికులకూ తేడా లేకుండా ఉచితంగా అందుబాటులో ఉండాలి.
- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.




**రంగారెడ్డి ఫిబ్రవరి 6 (మనం న్యూస్)** విద్యా , వైద్య రంగాలు పేదలకూ ధనికులకూ తేడా లేకుండా ఉచితంగా అందుబాటులో ఉండాలి అని రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా మారాలి అని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన వెన్ లాక్స్ మెడికల్ రిహాబిలిటేషన్ సెంటర్ ను ముఖ్య అతిథిలుగా ఎం వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు లు హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే అసలైన సంపద అని, యువత కాలానికి తగ్గట్టు కమ్యూని కేషన్ స్కిల్స్ ను అభ్యసించి, సమాజంలో నాయకత్వ పాత్ర పోషించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, నాణ్యమైన పునరావాస వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన యాజమాన్యంను ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజారోగ్యానికి ఇది కీలక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి , హాస్పిటల్ యజమాన్యం డా.స్వాతి ప్రత్తిపాటి, డా.సిద్ధార్థ్ సాయి , కామినేని ఎం డి శశిధర్ ,ఆర్ ఎస్ ఎస్ ఏపీ ప్రాంత సంఘచాలక్ సుందర్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రగుడు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6(మనం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం రోజున తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించారు చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో హస్తం ఘనవిజయం సాధిస్తుంది

- ప్రజలు ఆలోచించిఓటు వేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం షాద్ నగర్ విచ్చేసనమంత్రి పలు వార్డులను సందర్శించి కాలనీవాసులతో మమేకమై మాట్లాడారు. పార్టీకిపట్టం కట్టి ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలనిఅదేవిధంగా ప్రజలందరూ కూడా అభివృద్ధికి అండగా ఉన్న ప్రజాపాలన ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులను అమలు చేశాం అదే అభివృద్ధి మున్సిపాలిటీ ఎన్నికలలోవిజయం అందిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.అనంతరం ఏర్పాటుచేసినమీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయనమాట్లాడుతూ...

మున్సిపాలిటీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. మహిళా సాధికారికత పేరిట రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహలక్ష్మి పథకాలు. పాలమూరు లాంటి వెనుకబడిన జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలలు, ట్రిబుల్ ఐటీ కళాశాల, ఏకీకృత పాఠశాలల నిర్మాణాలు, రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు ఇలా అన్ని రంగాలలోనూ తమ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు. అందుకే ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు.వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవ లు అందుబాటులో ఉంటాయన్నారు. వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా కల్ల పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు.గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వైద్యానికి ఎటువంటి కొరత లేకుండా వైద్య రంగాన్ని అన్ని నిజాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రజా పాలనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

మనం Manam Editorial సంపాదకీయం




## ఓటు ఓ చైతన్య గీతం

ఓటంటే ఒట్టి మాటల కోట కాదోయి..
ఓటంటే ప్రజాస్వామ్య బాట సుమా

ఓటంటే ఇంకు చుక్క కాదోయి...
ఓటంటే వ్యవస్థనే
మార్చుకునే వెలుగు చుక్క సుమా
ఓటంటే చిత్తుకాగితం కాదోయి
ఓటంటే చైతన్యగీతం సుమా

ఓటంటే కీర్తి కిరీటం కాదోయి..
ఓటంటే స్ఫూర్తి పోరాటం సుమా!

ఓటంటే అసామాన్య స్వరబాణి కాదోయి
ఓటంటే సామాన్య జనవాణి సుమా..
ఓటంటే అమ్ముకునే సరుకు కాదోయి
ఓటంటే నీ అంబులపొదిలో శరము సుమా

ఓటంటే అపరిచిత పదం కాదోయి
ఓటంటే ఆత్మశుద్ధి వాక్యం సుమా..
ఓటంటే స్వార్థాల వ్యవహారం కాదోయి
ఓటంటే నిస్వార్థాల సమహారం సుమా..

ఓటంటే నిన్ను ఎత్తుకునే సంపతి కాదోయి
ఓటంటే నున్ను హత్తుకునే సొపతి సుమా
ఓటంటే రాచరికపు పీఠం కాదోయి
ఓటంటే రాజ్యాంగపు పాఠం సుమా.

పదకొండున పుర పోరు పండుగ
ఓటేయ్ ఓ అ'సామాన్యుడా' మెండుగా..!

**- డా. కటుకోఝ్వల రమేష్**
సెల్:9949083327

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# బడ్జెట్లో అభివృద్ధి లక్ష్యాల ప్రాధాన్యత ఉందా?



2026-27 సంవత్సరానికి, రుణాలు కాకుండా మొత్తం రాబడి రూ.36,51,547 కోట్లు, మొత్తం వ్యయం రూ.53,47,315 కోట్లుగా, ఆర్థికలోటు స్థూల దేశీయ ఉత్పత్తిలో 4.3 శాతంగా అంచనా వేయబడిందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి మొత్తం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా ఈ బడ్జెట్ ఎంత దూరంలో ఉంది అనేది ఇప్పుడు ప్రశ్న. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో 2025 సంవత్సరానికి మొత్తం 67.0 స్కోర్‌తో 167 దేశాలలో భారత దేశం 99వ ర్యాంకును సాధించింది. దేశంలో ఈ లక్ష్యాలను సాధించడానికి నీతి ఆయోగ్(NITI AYOG) సంస్థ, సహకార,పోటీ సమాఖ్య స్ఫూర్తితో 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఎజెండాను నడిపిస్తుంది. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, తన కేంద్ర బడ్జెట్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల విజయాలను ప్రభావితం చేసే వివిధ పథకాలు, కార్య క్రమాల కోసం మంత్రిత్వ శాఖలకు నిధులను కేటాయిస్తుంది. 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యా లను సాధించే దిశగా ఈ బడ్జెట్లో ఎంత నిధులను ప్రతిపాదించారో పరిశీలిద్దాం.

ఆహార భద్రత కోసం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఉచిత ఆహార ధాన్యాలు) కోసం 2,27,429 కోట్లు, తక్కువ ఆదాయ కుటుంబాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పక్కా గృహాలను అందించడానికి **PMAY**-అర్బన్ 2.0 కోసం 3,000 కోట్లు, జీవనోపాధికి హామీ ఇవ్వ డానికి కొత్త వికసిత్, భారత్-గ్యారంటీ కోసం 95,692 కోట్ల కేటాయింపులు చేసారు.

2025 ప్రపంచ ఆకలి సూచికలో 123 దేశాలలో భారతదేశం 102వ స్థానంలో ఉంది, ఇది తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది. ఆహార సబ్సిడీల కోసం బడ్జెట్ కేటాయింపులు చూస్తే 2026-27 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రంగానికి బడ్జెట్ దాదాపు 1.63 లక్షల కోట్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితులను 3 లక్షల నుండి 5 లక్షలకు సబ్సిడీ వడ్డీతో పెంచడం, ఉత్పాదకతను పెంచడానికి వాతావరణం, నేల ఆరోగ్యం మరియు పంట పద్ధతులపై రైతులకు నిజ-సమయ సలహా ఇవ్వడానికి ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను ప్రారంభించడం జరుగుతుంది.

2026-27 కేంద్ర బడ్జెట్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కేటాయింపును 1,05,530.42 కోట్లకు పెంచింది, ఇది గత సంవత్సరం కంటే 9-10% పెరుగుదల. ప్రాథమిక సంరక్షణ (NHM 39,390 కోట్లు), **AIIMS (PMSSY**11,307 కోట్లు) విస్తరించడం, వైద్య పరిశోధనలను 24% పెంచడం ద్వారా 4,821 కోట్లకు పెంచడం, డిజిటల్ హెల్త్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై కీలక చర్యలు దృష్టి ఉంటుంది.

2026-27 కేంద్ర బడ్జెట్ భారత విద్యా రంగానికి ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది, 'యువ శక్తి' (యువశక్తి) ను దేశం యొక్క 'విక్షిత్ భారత్' దార్శనికతకు చోదకంగా నిలిపింది. రికార్డు స్థాయిలో 1.39 కోట్లు కేటాయించడం ద్వారా, గత సంవత్సరం బడ్జెట్ కంటే 14.22% గణనీయమైన పెరుగుదల, ఇది విద్య నాణ్యతను మరియు విద్యా పంపిణీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

2026-27 కేంద్ర బడ్జెట్ లింగ-స్పందనాత్మక బడ్జెట్కు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. మొత్తం కేంద్ర బడ్జెట్లో లింగ బడ్జెట్ వాటా 2026-27 ఆర్థిక సంవత్సరంలో 9.37 శాతానికి పెరిగింది. మహిళలు మరియు బాలికల సంక్షేమం కోసం 5.00 లక్షల కోట్ల కేటాయింపు ముఖ్యంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్య, జీవనోపాధి, భద్రత నిర్ధారించడంపై ప్రభుత్వం యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది.

జల్ జీవన్ మిషన్‌కు 2026-27 బడ్జెట్ అంచనాలలో దాదాపు 67,670 కోట్లు కేటాయించబడింది. అయితే పారిశుధ్యం పట్టణ నీటి మౌలిక సదుపాయాలు, స్వచ్ఛ భారత్ మిషన్ - అర్బన్ 2026-27లో దాని కేటాయింపులను దాదాపు 2,500 కోట్లకు తగ్గించింది. అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమం కూడా మునుపటి అంచనాలతో పోలిస్తే (సుమారు 8,000 కోట్లు) తగ్గించబడింది. నదుల శుభ్రపరచడం మరియు సంబంధిత పారిశుధ్యం/నీటి నాణ్యత చర్యలకు మద్దతు ఇచ్చే నమామి గంగే మిషన్-ఐఐ కింద, బడ్జెట్ 2026-27కి దాదాపు 3,100 కోట్లు అందించింది




2026-27 ఆర్థిక సంవత్సరానికి పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ బడ్జెట్ కేటాయింపు దాదాపు 32,914.7 కోట్లు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం (రూఫ్టాప్ సోలార్) గృహాలలో స్వచ్ఛమైన ఇంధన స్వీకరణ, వికేంద్రీకృత ఉత్పత్తిని పెంచడానికి 2026-27లో దాదాపు 22,000 కోట్లకు పెరిగింది. విద్యుత్ మంత్రిత్వ శాఖకు కూడా 29,900 కోట్లకు పైగా, ట్రాన్స్‌మిషన్ అప్‌గ్రేడ్లు మరియు స్మార్ట్ మీటరింగ్ పై గణనీయమైన ప్రాధాన్యతనిచ్చింది.

మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధిని వేగవంతం చేయడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి, ఉపాధి మరియు వృద్ధికి 10,000 కోట్ల గ్రోత్ ఫండ్‌ను ప్రవేశపెట్టారు. స్వయం-నిరంతర భారత నిధికి 2,000 కోట్లు, శ్రామిక శక్తి సంసిద్ధతను మెరుగుపరచ డానికి బడ్జెట్ నైపుణ్య అభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ కేటాయింపును 9,886 కోట్లకు పెంచింది.

దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ మరియు కనెక్టివిటీని బలోపేతం చేయడానికి, ప్రభుత్వ మూలధన వ్యయాన్ని 12.2 లక్షల కోట్లకు పెంచుతుంది. దేశీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, సరఫరా గొలుసులను విస్తరించడానికి 40,000 కోట్లతో అధునాతన తయారీపై ప్రధాన దృష్టి ఉంది. ఐదు సంవత్సరాలలో10,000 కోట్ల వ్యయంతో బయోఫార్మా శక్తి కార్యక్రమం భారతదేశాన్ని బయోఫార్మాస్యూటికల్ హైటెక్ పరిశ్రమ వృద్ధిని భద్రపరచడానికి ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు 1,000 కోట్లు.

బడ్జెట్ సామాజిక రంగ వ్యయాన్ని సుమారు 2.60 లక్షల కోట్లకు పెంచింది, ఇది అణగారిన వర్గాలకు సమ్మిళిత సేవలకు మద్దతు ఇవ్వడానికి 12.7% ,మహిళా శిశు అభివృద్ధికి 28,183 కోట్లు, లింగ బడ్జెట్ వాటా 9.37% పెరిగింది. దివ్యాంగన్ కౌశల్ యోజన 200 కోట్లు, దివ్యాంగ్ సహారా యోజన 100 కోట్లు వైకల్యాలున్న వ్యక్తుల నైపుణ్యాలను, ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచడానికి ప్రవేశపెట్టబడ్డాయి.

2026-27 కేంద్ర బడ్జెట్లో, సమతుల్య పట్టణ వృద్ధి స్థిరమైన నగరాలు, సమాజాలు లక్ష్యంగా చిన్న పట్టణ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సేవలు ,ఆర్థిక సామర్థ్యాన్ని పెంచడానికి ఐదు సంవత్సరాలలో టైర్-2 మరియు టైర్-3 నగరాల్లో నగర ఆర్థిక ప్రాంతాలనుఅభివృద్ధి చేయడానికి 5,000 కోట్ల నిధిని కేటాయించారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల కోసం 85,522.39 కోట్లు కేటాయించబడింది.

భారతదేశ కేంద్ర బడ్జెట్ 2026-27లో, బాధ్యతాయుతమైన వినియోగం మరియు ఉత్పత్తికి సంబంధించి పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు 3,759.46 కోట్లు కేటాయించారు. కార్బన్ సంగ్రహణ, వినియోగం మరియు నిల్వ సాంకేతికతలకు కొత్త 20,000 కోట్ల బహుళ-సంవత్సరాల ప్రోత్సాహకం 2026-27లో దాదాపు 500 కోట్లు అంచనా వేయబడింది. 2026-27 బడ్జెట్ పత్రాలలో భారతదేశం ఏకీకృత అంశాన్ని ప్రదర్శించనప్పటికీ, ఈ లక్ష్య కేటాయింపులు కీలక రంగాలలో స్థిరమైన వినియోగం, ఉత్పత్తి సామర్థ్యం మరియు తగ్గిన పర్యావరణ ప్రభావం వైపు క్రమంగా మార్పును సూచిస్తాయి.

2026-27 కేంద్ర బడ్జెట్లో, సముద్ర పర్యావరణ వ్యవస్థలు, మత్స్య స్థిరత్వం మరియు జల జీవవైవిధ్యంతో సహా లైఫ్ బిలో వాటర్‌కు ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా 2,761.80 కోట్ల వార్షిక కేటాయింపును ప్రతిపాదించింది.

2026-27 కేంద్ర బడ్జెట్లో, 'భూమిపై జీవితం' అడవులు, జీవవైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ వ్యవస్థ రక్షణకు ప్రభుత్వం అందించే మద్దతు పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కింద కేటాయింపుల ద్వారా ప్రతిబింబిస్తుంది., ఇది 2026-27 సంవత్సరానికి 3,759.46 కోట్లు. కాలుష్య నియంత్రణ కార్యక్రమాలకు నిధులు 1,091 కోట్లకు పెరుగుతాయి. నేషనల్ మిషన్ ఫర్ ఎ గ్రీన్ ఇండియాకు దాదాపు 212.5 కోట్లు కేటాయించబడ్డాయి. ప్రాజెక్ట్ టైగర్ మరియు ప్రాజెక్ట్ ఎలిఫెంట్ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ దాదాపు 290 కోట్ల కేటాయింపుతో సహాయపడుతుంది.

2026-27 కేంద్ర బడ్జెట్లో, శాంతి, న్యాయం మరియు బలమైన సంస్థలకు అనుసంధానించబడిన కేటాయింపులు చట్ట అమలు, న్యాయం అందించడం ,సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించాయి, న్యాయ మంత్రిత్వ శాఖకు 4,509 కోట్లు, న్యాయవ్యవస్థను డిజిటలైజ్ చేయడానికి 1,200 కోట్లు, అంతర్గత భద్రత, పోలీసింగ్ విధులను బలోపేతం చేయడానికి 1.73 లక్షల కోట్ల ప్రాధాన్యత నిస్తూనే న్యాయం మరియు సంస్థాగత డిజిటలైజేషన్‌ను పొందడంలో అవసరమైన పెట్టుబడిని కొనసాగిస్తుంది.

2026-27 కేంద్ర బడ్జెట్లో, అంతర్జాతీయ సహకారం, ప్రపంచ భాగస్వామ్యాలు, అభివృద్ధి సహకారానికి మద్దతు ఇచ్చే లక్ష్యాల కోసం భాగస్వామ్యాలకి నిధులు ప్రధానంగా స్నేహపూర్వక దేశాలకు విదేశీ గ్రాంట్లు-ఇన్-ఎయిడ్‌గా 5,685.56 కోట్లు కేటాయించింది, నిర్దిష్ట ద్వైపాక్షిక సహాయంలో 2026-27లో భూటాన్‌కు2,288 కోట్లు, నేపాల్‌కు800 కోట్లు, మాల్దీవులకు 550 కోట్లు మరియు శ్రీలంకకు 400 కోట్లు ఉన్నాయి. ఈ అంతర్జాతీయ మరియు సహకార ఆర్థిక చర్యలు స్థిరమైన అభివృద్ధి కోసం బహుళ-స్థాయి భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. ఈ వ్యూహాలు వ్యక్తులు, కమ్యూనిటీలు, ప్రభుత్వాలు సమిష్టిగా స్థిరమైన అభివృద్ధి కోసం పని చేయడానికి మార్గాలు అందిస్తాయి. రోజువారీ అలవాట్లలో మార్పులు, మనం చేసే ఎంపికలు విధానాల స్థాయిలో కార్యక్రమాలు రాబోయే తరాలకు మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ సూత్రాలను స్వీకరించడం ద్వారా, మనం మరింత సమతుల్యమైన, స్థిరమైన జీవన శైలి కోసం దోహదం చేయవచ్చు.

**- డాక్టర్. పి.ఎస్. చారి**
8309082823

# రామభాయి త్యాగం మరువలేనిది



భారతదేశ సామాజిక చరిత్రలో బీఆర్ అంబేడ్కర్ పేరు ఎంతటి విప్లవాత్మకమో, ఆయనకు నీడలా నిలిచిన మహిళ రామభాయి అంబేడ్కర్ పాత్ర అంతే గొప్పది. నేడు (07.02.2026) ఆమె జయంతి సందర్భంగా రమాబాయి జీవితాన్ని కేవలం అంబేడ్కర్ భార్య అనే పరిధిలో కాకుండా, ఒక త్యాగమూర్తి, అవగాహన గల భార్య, సామాజిక మార్పుకు మౌన సైనికురాలుగా చూడాల్సిన అవసరం ఉంది. రామభాయి ఒక సాధారణ మహిళ కాదు, చదువులు లేని గ్రామీణ నేపథ్యానికి చెందిన మహిళ. చిన్న వయసులోనే వివాహం, పేదరికం, కుటుంబ బాధ్యతలు ఇవన్నీ ఆమె జీవితాన్ని కఠినతరం చేశాయి. కానీ ఆమెకు ఉన్న గొప్పతనం ఏమిటంటే, తన జీవితాన్ని భర్త లక్ష్యంతో ఏకం చేసుకోవడం. అంబేడ్కర్ పోరాటం వ్యక్తిగతం కాదు. అది సమాజ విముక్తి పోరాటం. ఆ పోరాటాన్ని అర్థం చేసుకున్న భార్యగా రామభాయి గారు నిలిచారు.

సామాజిక రాజకీయ సందర్భంలో రమాబాయి పాత్ర అంబేడ్కర్ కులవ్యవస్థ, అసమాన తలపై పోరాడుతున్న కాలంలో కుటుంబ జీవితం చాలా కష్టసాధ్యమైనది. నిరంతర ప్రయాణాలు, విదేశీ చదువులు, ఆర్థికఇబ్బందులు ఇవన్నీ రమాబాయి భుజాల మీదే పడ్డాయి. భర్త ఆలోచ నలకు భరోసాగా నిలిచింది.

రాజకీయంగా ఆమె వేదికలపై మాట్లాడలేదు. కానీ అంబేడ్కర్ గారు మాట్లాడే ప్రతి మాట వెనుక ఆమె చేసిన త్యాగం ఉంది. సామాజిక విప్లవాలు సాధారణంగా ప్రసంగాల వల్ల కాదు, కుటుంబాలలోని మౌన సహకారంతో సాధ్యమవుతాయన్న సత్యానికి రమాబాయిగారు సాక్ష్యం. అంబేడ్కర్ రమాబాయిమధ్య ప్రేమ,కమ్యూనికేషన్ వారి ప్రేమ



సినిమా ప్రేమ కాదు, అది త్యాగంతో నిండిన అవగాహన ప్రేమ. అంబేడ్కర్ గారు విదేశాల్లో ఉన్నప్పుడు రమాబాయిగారు ఎదుర్కొన్న ఒంటరితనం, పేదరికం, పిల్లల మరణం వంటి బాధలు అసాధారణమైనవి. ఆమె భర్త లక్ష్యాన్ని ఎప్పుడూ ప్రశ్నించలేదు.నువ్వు ప్రజల కోసం బతకాలి అనే భావనతో ఆమె అంబేడ్కర్ గారిని ముందుకు నెట్టింది. అంబేడ్కర్ కూడా రమాబాయి త్యాగాన్ని జీవితాంతం గుర్తుంచు కున్నారు. ఆమె మరణం ఆయనను తీవ్రంగా కుదిపేసింది. సాంస్కృతికంగా రమాబాయి ప్రాధాన్యత పురుషాధిపత్య సమాజంలో భార్య పాత్రను సేవకు రాలిగా మాత్రమే చూసే ధోరణి ఉంది. కానీ రమాబాయి సేవకురాలు కాదు, సహచరిణి. ఆమె అంబేడ్కర్ గారి వ్యక్తిత్వాన్ని నిర్మించిన శక్తి. ఆమె జీవితం బహుజన మహిళలకు ఒక సందేశం. చదువు లేకపోయినా, అవగాహన ఉంటే చరిత్రను మార్చవచ్చని నేటి ఆధునిక సమాజానికి తెలియచెప్పిన ఆదర్శ దంపతులు వారు.

నేటి సమాజంలో భార్య భర్తల మధ్య సంబంధం ఎక్కువగా అహంకారం, అధికారం, అనుమానాల చుట్టూ తిరుగుతోంది. కానీ అంబేడ్కర్ రమాబాయి దంపతులు మనకు చెప్పే పాఠం వేరే. భార్య భర్తలు ఒకరి లక్ష్యాన్ని మరొకరు గౌరవించాలి.. ప్రేమ అంటే అధికారం కాదు, అవగాహనకుటుంబం అంటే వ్యక్తిగత సుఖం మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా భర్త విజయం వెనుక భార్య త్యాగాన్ని గుర్తించాలి భార్యను బలహీనురాలిగా కాదు, సహచరిణిగా చూడాలి ..ఈ విలువలు నేటి ఆధునిక సమాజంలో అత్యవసరం. రమాబాయి డా.అంబేడ్కర్‌ని భౌతికంగా కాకుండా తన లక్ష్యాన్ని చూసి ఎంతగా ఇష్టపడి సామాజికంగా గౌరవించింది. తాను సంపాదించిన డబ్బులని అంబేద్కర్ చదువుల ఖర్చుల కోసం వెచ్చించింది. సామాజిక లక్ష్యం కోసం తమ బిడ్డల ఆరోగ్యం కోసం దాచుకున్న కొద్దిపాటి డబ్బుని కూడా అంబేద్కర్ అవసరాల కోసం వెచ్చించి, భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాసే ప్రక్రియలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రమాబాయి చేసిన త్యాగం మరువలేనిది. అంతిమంగా రమాబాయి అంబేడ్కర్ చరిత్రలో పెద్దగా మాట్లాడబడని గొప్ప మహిళ.

ఆమె జీవితం మనకు చెప్పేది ఒక్కటే మహానుభావుల వెనుక మౌనంగా నిలిచే మహానుభావురాలు ఎప్పుడూ ఉంటారు. డా. అంబేడ్కర్ సామాజిక రాజకీయ సాంస్కృతిక విప్లవానికి రమాబాయి త్యాగమే బలమైన పునాది. ఆమె జయంతి సందర్భంగా, ఆమెను స్మరించుకోవడం అంటే కేవలం పూలు వేయడం కాదు, ఆమె విలువలను మన జీవితాల్లో అమలు చేయడమే నిజమైన నివాళి.

**- పుల్లెంల గణేష్**
9553041549

# సహ చట్టానికి చాప చుట్టే యత్నాలు



అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా జన హితం కోరుతూ ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత కార్యాలయాల్లో అవినీతి నియంత్రించడానికి రెండు దశాబ్దాల క్రితం అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టానికి చాపచుట్టే ప్రయత్నాలు ఆది నుండి జరుగుతూనే ఉన్నాయి. ప్రజలకు నిజం చెప్పడానికి పరిపాలనలో నీతి నియమాలను పరిరక్షించడానికి ఉద్దేశించబడిన ఈ చట్టాన్ని అణచడానికి కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ఎన్నో కుట్రలు కుహకాలు చేస్తూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన డేటా ప్రొటెక్షన్ బిల్లులోని సెక్షన్ 30 (2) ద్వారా సమాచార హక్కు చట్టం లోని సెక్షన్ 8ని సవరించాలని ప్రతిపాదించింది. తాజాగా కేంద్ర ఆర్థిక సర్వే సమాచార హక్కు చట్టాన్ని పున సమీక్షించాలని గోప్యమైన నివేదికలకు మినహాయింపులు ఇవ్వాలని చట్టం పరిధిని కుదించాలని పేర్కొనడం వల్ల సమాచార హక్కు చట్టం లక్ష్యం దెబ్బతిని ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంది.

ఆర్థిక సర్వే సూచనలతో సహా చట్టం సమాధి. కేంద్ర ప్రభుత్వం జనవరి 29న పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన ఆర్థిక సర్వే సమాచార హక్కు చట్టాన్ని బలమైన ప్రజాస్వామ్య సంస్కరణగా పేర్కొంటూనే పున సమీక్షించాలనీ సూచించినది. దేశంలో ప్రవేశపెట్టిన చట్టాలలో పౌర సమాజం ఎక్కువగా వినియోగించుకుంటున్న చట్టం సమాచార హక్కు చట్టం. అవినీతిపై యుద్ధం చేయడంలో ఇంతటి ప్రజాదారణ పొందిన ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా కోరలు పీకే ప్రయత్నం చేస్తుంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే సమాచార హక్కు చట్టంపై కొన్ని సూచనలు చేస్తూ గోప్యమైన సిబ్బంది నివేదికలకు మినయింపు ఇవ్వాలని పాలనపై ప్రభావం చూపే కీలకమైన పత్రాల వెల్లడి విషయంలో నిరోధించడానికి పార్లమెంటరీ



పర్యవేక్షణతో కూడిన మినిస్టీరియల్ వీటోను పరిశీలించాలని పేర్కొంది. అలాగే సిబ్బంది బదిలీలు గోప్య నివేదికలు వంటి సేవా రికార్డులను సమాచార హక్కు చట్టం నుండి వినాయించాలని నుండి సూచించింది.

తుది నిర్ణయం తీసుకునే వరకు అంతర్గత చర్చల నోట్స్ ముసాయిదా నివేదికలను మరియు పత్రాలను ఇవ్వవద్దని సమాచార హక్కు చట్టం పరిధిని కుదించాలని పేర్కొంది. ఈ సూచనలపై కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే సమాచార హక్కు చట్టం దరఖాస్తులను అధికారులు చాలా తేలిగ్గా తిరస్కరించే అవకాశం ఉంది. సాధారణ సమాచారం కూడా పౌర సమాజానికి అందడం గగనంగా మారుతుంది.

వ్యక్తిగత గోప్యత చట్టంతో ఇబ్బందే.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వ్యక్తిగత గోప్యత చట్టంలోని సెక్షన్ 30(2) ఆర్టిఐ చట్టానికి సవరణను ప్రతిపాదించింది. వ్యక్తిగత సమాచారానికి మినహాయింపు ఇచ్చే విధంగాసెక్షన్ 8(1)ను పూర్తిగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కార్యరూపం దాలిస్తే సమాచార హక్కు చట్టం స్ఫూర్తి లక్ష్యం, ప్రజాప్రయోజనాలు దెబ్బతింటాయి. సమాచార హక్కు చట్టం అమలు ప్రశ్నార్థకంగా మారుతుంది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 8లో ఉన్నటువంటి ప్రధాన నిబంధన విశాల ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఇవ్వవలసిన సమాచారం ఇవ్వకుండా అధికారులు అడ్డుకునే అవకాశం ఉంది.

కేంద్ర ఆర్థిక సర్వే సమాచార హక్కు చట్టం నిర్వీర్యం అయ్యే విధంగా ఇచ్చిన సూచనలు మరియు సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యక్తిగత గొప్పత చట్టంలోని ఉన్న నిబంధనలపై పౌర సమాజం ఉద్యమకారులు ఉద్యమిస్తేనే ఆర్టిఐ చట్టానికి మనుగడ మరియు అక్రమార్కుల పట్ల వజ్రాయుధంగా మారిన బ్రహ్మాస్త్రానికి బలం చేకూరుతుంది.

**- అంకం నరేష్**
6301650324

# మాడభూషి జీవితం... నేటికి ఆదర్శం

మాడభూషి అనంత శయనం అయ్యంగార్ ప్రముఖ న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, అత్యుత్తమ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, లోకసభ స్పీకర్‌గా,జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4న ఆంధ్ర ప్రదేశ్ లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచానూరులో జన్మించారు. తిరుపతి లోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఏ పట్టా పొందిన తరువాత, 1913లో మద్రాస్ లా కాలేజీ నుండి పట్టా పొందారు. 1915లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనంగా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమం లోకి ప్రవేశించారు.

బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసన సభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు,అయ్యంగార్ అధికమెజారిటీతో సభకుఎన్నిక య్యారు. అయ్యంగార్ అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. 1942 'క్విట్ ఇండియా'లో పాల్గొన్నందుకు 1940, 1944 మధ్య అయ్యం గార్ మూడు సంవత్స రాలు జైలు శిక్ష అనుభవించారు.

రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజం లోని అణగారిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్య కలాపాలలో అయ్యంగార్ పాల్గొన్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నారు. హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు.

ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో-ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయినారు. 1946-47 మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కూడా పని చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యం గార్ను దాని డిప్యూటీ స్పీకర్గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950-52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్ల మెంటు డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. అయ్యంగార్ గొప్ప, సమర్థ వంతమైన పార్ల మెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధన లను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు.

1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడి నప్పుడు, అయ్యంగార్ ఐదేళ్ల పాటు ఆయనను స్పీకర్‌గాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది.

1960లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, దేశంలోని శాసన సభల ప్రిసైడింగ్ అధికారుల సమావేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో అయ్యంగార్ మూడవసారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్‌గా పని చేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామా టిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూషన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక-సాంస్కృతిక, విద్యాసంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్‌గా పని చేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు.

మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు. అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి ఆయన్ని ప్రేరేపించింది.

బీహార్ గవర్నర్‌గా పూర్తి కాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యంగార్ 1978 మార్చి 19న తన 87వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# కాంగ్రెస్ హామీలపై ప్రజలు ఆలోచించాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి సమావేశాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది అని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ను ఆయన గట్టిగా నిలదీశారు. రైతుబంధు, తులం బంగారం, వృద్ధులకు₹4,000 పెన్షన్, వడ్లకు₹500 బోనస్, మహిళలకు₹2,500, బతుకమ్మ చీరలు వంటి హామీలు ఏవీ అమలుకాలేదని అన్నారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, రైతుబంధు, సన్న వడ్లకు బోనస్, ఫీజు రీయింబర్స్మెంట్, షాదీ ముబారక్, పెన్షన్లు వంటి అనేక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను వారి హామీలపై ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని, మాయమాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ వార్డు స్థాయి సమావేశాలు 13వ, 14వ వార్డుల్లో విజయవంతంగా జరిగాయని తెలిపారు. మన తెలంగాణను కాపాడుకోవాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నిలబెట్టాలంటే, జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ ఎన్నిక ఇంచార్జ్ మాజీ జెడ్పి చెర్మన్ మారేపల్లి సుదీర్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీకే కేంద్ర బిందువుగా ఉన్న 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ గా తనకు ఒక అవకాశం కల్పిస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి నీల కుమార్ అన్నారు. తాను పోటీ చేస్తున్న 21వ వార్డులోని పలు వీధుల్లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నీల కుమార్ మాట్లాడుతూ... తాను ఎన్నికల బరిలో నిలిచిన 21వ వార్డులోని ప్రతి కుటుంబం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు తనను ఒక కుటుంబ సభ్యుడిగా భావించి సంపూర్ణ మద్దతు తెలుపుతుండడం సంతోషంగా ఉందన్నారు. జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో తాను కౌన్సిలర్ గా విజయం సాధిస్తే వార్డు అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వార్డులో పలుచోట్ల రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, తాను గెలిచిన వెంటనే రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని అన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన మినరల్ వాటర్ అందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ( వార్డు ప్రజల సమన్వయంతో 21వ వార్డును జమ్మికుంట మున్సిపాలిటీకే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వసనీయతే తన గెలుపుకు కారణమవుతుందని అన్నారు. వార్డు ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారనే పూర్తి విశ్వాసం తనకు ఉందని అన్నారు.

# 18వ వార్డులో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి



బెల్లంపల్లి, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): బెల్లంపల్లి పట్టణంలో 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రచ్చ స్వప్న గెలవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం గడపగడపకి ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారానికి జిల్లా ఎలక్షన్ ఇన్చార్జ్ కన్నెబోయిన ఓదేలు, మాజీ ఎమ్మెల్యే అము రాజుల శ్రీదేవి, బెల్లంపల్లి ఎలక్షన్ ఇంచార్జ్ రావుల రాజేందర్ గారు ఎలక్షన్ కన్వీనర్ కేశవ రెడ్డి, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, 18వ వార్డులో స్వప్న అధిక మెజార్టీతో ఘనవిజయం సాధించాలని అభ్యర్థించడం జరిగింది.

# 500 ఎకరాలలో ఆయిల్ ఫాం పంట సాగు జరగాలి

- ఆయిల్ ఫాంలో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ఫిబ్రవరి 06 (మనం ప్రతినిధి): మార్చి 2026 నాటికి మరో 500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆయిల్ ఫామ్ పంట సాగు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు నూతనంగా మనం 525 ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు చేశామని అన్నారు. మార్చి నాటికి మరో 500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు పూర్తి చేయాలని, దీనికి తగిన విధంగా డ్రిప్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యం చేరుకోవాలని అన్నారు . 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన విస్తరణ అధికారి,ఆయిల్ ఫామ్ ఫీల్ ఆఫీసర్ లు,డ్రిప్ సిబ్బంది కి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి, ఫిబ్రవరి 6 (మనం ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్లోని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎస్సైలు, సీఐలు,ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించి అవసరమైన ఆదేశాలు,సూచనలు జారీ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని,ప్రతి ఓటరు ఎలాంటి భయం,ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6(మనం ప్రతినిధి): ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్ నుంచి 4060 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం 09.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జ

# రూ. 500కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వినోద్ వెంకట్ స్వామి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 6,( మనం న్యూస్): బెల్లంపల్లి నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో 500 కోట్లతో సమగ్ర అభివృద్ధి చేస్తానని శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి, 29,30,31,32 వార్డులలో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి నిధుల కొరత ఉండదని, బెల్లంపల్లి నీ అన్ని రంగాల అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే 19 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించామని, 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కథ పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, ఆ కాలంలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ఒక్క లబ్ధిదారుకైన అందజేశారా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవని, ప్రజల సమస్యలపై అవగాహన కలిగిన, ప్రజల మధ్య ఉండే నాయకులని గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, తమ వార్డ్ లోని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతోటి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో 29వ వార్డు అభ్యర్థి మేడి పున్నం చంద్, 30వ వార్డు అభ్యర్థి గెల్లి విజయలక్ష్మి, 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గెల్లి సంధ్య, 32 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీలి హారిక, 4 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పంగ శాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలి

- ఓటర్ ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించాలి
- ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు
- ఆర్ఎంసి కమిషనర్ జె అరుణ శ్రీ



గోదావరిఖని, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిాచడానికి పోలింగ్ సిబ్బంది సహకరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు కార్పోరేషన్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఎన్టీపిసి పిటిఎస్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఓటర్లు, అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ సాఫీగా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. ఓటర్ ఒరిజినల్ గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతనే ఓటు వేయడానికి అనుమతించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు కేడం శ్రీనివాస్, జె శ్రీనివాస్ లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- మంథని సమగ్రాభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం
- పదేళ్లలో జరిగిన అభివృద్ధిపై ఆలోచన చేయండి
- కాంగ్రెస్ అవకాశం ఇస్తే పాతరోజులే పునరావృతం
- రెండేళ్లలో కాంగ్రెస్ పాలనతో జరిగిందేమీ లేదు
- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథనిఫిబ్రవరి06 (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ అంటేనే సంక్షేమంఅభివృద్ధి అనిమంథనిమాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా షాపింగ్ ఏరియాలో మరియు 4,5,6వ వార్డులు (గంగపూరి , లైన్ గడ్డ,కూచిరాజ్ పల్లి,శ్రీరామ్ నగర్, బోయిన్ పేట, గొల్లగూడెం)లో ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారంనిర్వహించారు.ఆయా వార్డుల్లో పర్యటించిన ఆయన ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నాటి నుంచి నేటి వరకు మంథని సమగ్రాభివృద్ధికి కట్టుబడే ఉన్నామని, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్నామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. బడుగు బలహీనవర్గాలకు మేలు చేయాలనే ఆలోచనతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు అవకాశం ఇస్తే పాత రోజులే పునరావృతం అవుతాయని, అధికారం,పదవులు తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు.ఇదివరకే కాంగ్రెస్కు ఓటు వేసి మోసపోయి గోసపడుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆనాడు మాయమాటలు చెప్పినోళ్లు మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ నిలదీయాలన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మంథనికి జరిగిన మేలు ఏమీ లేదనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.

మంథని అభివృద్ధికిబాటలు పడాలంటే బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని,అవినీతికి ఆస్కారం లేని పాలన అందిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని, మున్సిపాలిటిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మార్పుకు బీజం పడాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



# తపాల్పూర్లో దొంగల హల్ చల్

జన్నారం, ఫిబ్రవరి 6(మనం న్యూస్): జన్నారం మండలం లోని తపాల్ గ్రామంలో గురువారం దొంగలు హల్ చల్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తపాల్ పూర్ గ్రామానికి చెందిన రామటెంకీ లావణ్య ఆమె భర్త రాజన్న కూతురు ఆరాధ్య తో కలిసి రాత్రి నిద్ర పోతున్న సమయంలో సుమారు మూడు నుంచి నాలుగు గంటల ప్రాంతంలో ఎవ్వరో కొంతమంది తమ ఇంటి ముందు వున్న రేకులను గట్టిగా కొట్టడంతో శబ్దం విని తలుపులు తీసి బయటకు వెళ్లటంతోనే ముకాలకు మాస్క లు పెట్టుకొని కళ్ళలో కారం కొట్టి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని పారిపోయారని జరిగిందని బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# వంతెనను ఢీకొట్టినబస్సు

- టైర్ బ్లాస్ట్ కావడంతో ప్రమాదం
- పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని ఆర్ఓబి వంతెన సమీపంలో శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు ముందు టైర్ ఒక్కసారిగా బ్లాస్ట్ కావడంతో బస్సు అదుపుతప్పి ఆర్ఓబి వంతెన గోడను ఢీకొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటన స్థలంలో ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ప్రకారం... హుజురాబాద్ నుంచి జమ్మికుంటకు వస్తున్న మినీ ఆర్టీసీ బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు చెప్పారు. బస్సు ఆర్ఓబి వంతెన సమీపంలోకి రాగానే ఒకసారిగా బస్సు టైర్ బ్లాస్ట్ కావడంతో అదుపుతప్పి వంతెన రక్షణ గోడను ఢీకొట్టినట్లు చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారని తెలిపారు. తాము వెంటనే స్పందించి బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు సహకరించామని బస్సు ప్రమాదంలో సుమారు 15 మందికి స్వల్ప గాయాలైనట్లు చెప్పారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్ ల సహాయంతో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**బస్సు టైరు బ్లాస్ట్ కావడానికి రహదారిపై ఉన్నగుంతలే కారణమా..?**

ఆర్టీసీ బస్సు ముందు టైరు ఒక్కసారిగా బ్లాస్ట్ కావడంతో బస్సు ఆర్ఓబి వంతెన రక్షణ గోడను ఢీకొట్టడంతో పెను ప్రమాదం తప్పినప్పటికీ బస్సు టైర్ బ్లాస్ట్ కావడానికి వంతెన సమీపంలో రహదారిపై ఉన్న గుంతలే కారణమని పలువురు స్థానికులు ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఆర్ఓబి వంతెన సమీపంలోని రహదారిపై గుంతలు ఏర్పడినప్పటికీ మున్సిపల్ అధికారులు గుంతలను పూడ్చే చర్యలు చేపట్టేందుకు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై ఏర్పడిన గుంతలలో చిన్నచిన్న రాళ్లతో కూడిన మట్టిని పోయడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గుంతలను పూడ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవాలి



కోరుట్ల ,ఫిబ్రవరి 6 (మనం న్యూస్): కోరుట్ల పట్టణంలో రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఉద్దేశంతో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డి.ఎస్.పి అడ్డూరి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణ పరిధిలోని పలు వార్డులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామాన్య ప్రజలను ఎలాంటి ప్రలోభాలకి గురి చేయకుండా, ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల సిఐబి సురేష్ బాబు, మెట్పల్లి సిఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి, ఎస్ఐ రామచంద్రం, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కతలాపూర్ ఎస్ఐ రవికుమార్, మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ అనిల్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్, సబ్ డివిజనల్ ఫోర్స్ సుమారు 70 మంది పోలీసులు ఈ కవాతు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వనంలో... జాతర

### మహా జాతరకు వేళాయె

### ఫిబ్రవరి 15-17 వరకు మూడు రోజుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

### పుణ్యస్నానాలు, బండ్ల ఉత్సవం, రథోత్సవం ప్రధాన ఆకర్షణలు

### బస్సులు, నీటి విడుదల, పోలీస్ బందోబస్తుతో ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6(మనంన్యూస్):** రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అత్యంత వైభవంగా జరిగే మరో జాతరగా గుర్తింపు పొందిన ఏడుపాయల వనదుర్గాభవాని మాత మహా జాతరకు షెడ్యూల్ విడుదల అయింది. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వద్ద జరిగే ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్నారు. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి మధ్యలో వెలిసిన ఆ వనదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 3 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా యంత్రాంగం.. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఏడుపాయల వద్ద మంజీరా నది.. ఏడు పాయలుగా విడిపోయి.. వనదుర్గమ్మ అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహిస్తుంది. ఈ పవిత్ర క్షేత్రానికి ప్రతీ సంవత్సరం లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు.

**ఈ జాతరకు ఆ పేరు ఎలా వచ్చిందంటే..?**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్ సాన్ పల్లి వద్ద మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి ప్రవహిస్తుంది. వేద కాలం నాటి పురాణాల ప్రకారం, జనమేజయుడు చేసిన సర్పయాగ ఫలాన్ని స్వీకరించడానికి సప్తర్షులు ఏడు పాయలుగా మారి ఇక్కడ ప్రవహించారని భక్తుల నమ్మకం. అందుకే దీనికి 'ఏడుపాయలు' అనే పేరు వచ్చింది. ఇక ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా దాదాపు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**15 లక్షల మందికి పైగా భక్తులు...**

ఈ జాతరకు కేవలం మెదక్ జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ , పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసమూహానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు స్నానాల సమయంలో ఇబ్బంది కలగకుండా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడంతో పాటు, ఘాట్ రోడ్ల మరమ్మతులు, బారికేడ్ల నిర్మాణం , తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. రవాణా సౌకర్యం కోసం తెలంగాణ ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, భారీ పోలీస్ బందోబస్తును కూడా మోహరిస్తున్నారు. వనదుర్గమ్మ ఆశీస్సుల కోసం వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**ముఖ్యమైన ఘట్టం బండ్ల ఉత్సవాలు...**

ఈసారి ఏడుపాయల మహాజాతరలో భాగంగా తొలిరోజు మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని.. భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఆ తర్వాత వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక రెండో రోజైన ఫిబ్రవరి 16వ తేదీన ఏడుపాయల జాతరలోనే అత్యంత ముఖ్యమైన ఘట్టమైన బండ్ల ఉత్సవాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహించనున్నారు. ఈ బండ్ల ఉత్సవానికి.. ఏడుపాయల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి తీసుకువస్తారు. వాటిని ఆలయ చుట్టూ ప్రదర్శనగా తిప్పుతూ తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇక జాతర చివరి రోజైన ఫిబ్రవరి 17వ తేదీన రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగియనుంది.







## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న రేవంత్ సర్కార్



- సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుంది
- మల్లన్నసాగర్ ముంపు బాధితులకు న్యాయం చేస్తాం
- ఎన్నికల గజ్వేల్ బల్దియా ఇన్‌చార్జ్ కూన శ్రీశైలం గౌడ్

**సిద్దిపేట, జనవరి 6(మనం ప్రతినిధి):** పేదలతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తుందని మాజీ మంత్రి, గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడి పల్లి నవ్య శ్రీ, సహన సమీర్, గాజుల భారతమ్మలు పోటీ చేస్తున్న వార్డుల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అనేక చారిత్రాత్మక పథకాలను పేదల కోసం అమలు చేస్తున్నారన్నారు. పేదలు ఆర్థికంగా నిలదొక్కోవడానికి అన్ని వర్గాలను సమానంగా సామాజిక ఆర్థిక రంగాల్లో ముందుకు సాగే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసిందని ఇంకా కొన్నింటిని పూర్తి చేస్తుందని పేర్కొన్నారు. పంట రుణాల మాఫీ, ఉద్యోగ భర్తీ, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం లాంటి కార్యక్రమాలు దేశంలోనే మంచి గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కట్టుబడి పని చేస్తుందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ కోర్టు కేసులు వేయించి అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలమని దొంగ మాటలు చెప్పిన బిఆర్ఎస్ పార్టీ బుట్టంగారి మాధవరెడ్డి తో కేసులు వేయించి బీసీల అభ్యున్నతిని అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాధవ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చిందని ఇది బీసీ వర్గాలు గుర్తించాలని సూచించారు. ఓవైపు బీసీల కోసం అనుకూలమని చెప్తూనే మరోవైపు బీసీలను వంచిస్తుందన్నారు.

**గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత**

గజ్వేల్ పట్టణంతోపాటు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రాయితీలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని అర్హులందరికీ అందవలసిన ప్యాకేజీలు వర్తింపజేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ గెలుచుకుంటే గతం కంటే ఎక్కువ అభివృద్ధిని చేసి చూపిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పి అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పార్టీ వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం



- 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ జాహెద్

**చేవెళ్ల, ఫిబ్రవరి 06 (మనం న్యూస్):** 11వ వార్డు అభివృద్దే నా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ జాహెద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. 11వ వార్డులో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా నా శాయశక్తుల అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని వివరించారు. కాంగ్రెస్ పాలనలో అబివృద్ధి మొత్తం శూన్యమన్నారు. మీ అమూల్యమైన ఓట్లు వేసి తనను ఆశీర్వదిస్తే మీకు ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, దశరథ్, నాయకులు మల్లేష్, మహమ్మద్ దాతర్, సత్యనారాయణ గౌడ్, రాజ మల్లేష్ గౌడ్, మొహమ్మద్ నజీర్ పాష, మహమ్మద్ కాలేద్, తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- సీఎం రేవంత్ రెడ్డి నుండి నిధులు తీసుకువస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 6 మనం ప్రతినిధి:** సదాశివపేట మున్సిపాలిటీలో 20 వార్డు సభ్యులను గెలిపిస్తే సదాశివపేట మున్సిపాలిటీ సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని ఎన్నికల ప్రచారంలో టిటిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ నేరుగా మాన్జీరా నుండి సదాశివ పేటకు మీరు అందేలా ఇది పథకం కోసం 200 కోట్లు ఇవ్వబోతున్నాన ని ఇచ్చారు మంజీరా నీరు కాకుండా ప్రతివాడును ఈ రోడ్లు డ్రాయింగ్లు మహిళా సంఘాలకు భవనాలు కమ్యూనిటీ హాల్ కోసం సైతం సీఎం రైల్వే రేవంత్ రెడ్డి ని నిధులు అడిగి తీసుకు వస్తానని అన్నారు జగ్గారెడ్డి మాట ఇచ్చిందంటే సీఎం రేవంత్ రెడ్డి సైతం ఓకే అంటాడని నా మాటకు సీఎం రేవంత్ రెడ్డి విలువ ఇస్తాడని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని వార్డులకు నిధులు ఇవ్వమని నేను సీఎం రేవంత్ రెడ్డిని అడగలేనని 2013లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీకు ఇళ్ల పట్టాలు ఇస్తే ఇప్పుడున్న ప్రస్తుత ఎమ్మెల్యే మిమ్మల్ని పోలీసులను పెట్టి మరీ కాల్ చేయించాడు కదా అని గుర్తు చేశారు అప్పుడు నేను ఇళ్ల స్థలాలకు ఇచ్చిన సగ భూమిని తారుమారు చేశారని అన్నారు మిగతా 4000 మందికి నిజాంపూర్ రోడ్ లో ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌తో కూడా చర్చిస్తున్నానని అన్న సదాశివపేటలో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి హోమ్ లైట్ శ్రీనివాసరెడ్డి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంచార్జ్ మంత్రి వివేక్ సైతం కూడా చెప్పారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎవరైనా అభ్యర్థుల ఓటమికి తెరవెనుక ప్రయత్నం చేసే నా దగ్గరకు రానివ్వనని వాళ్ల సంగతి చూస్తానని జగ్గారెడ్డి హెచ్చరించారు.





## 12వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం

**చేవెళ్ల, ఫిబ్రవరి 06(మనం న్యూస్) :** 12వ వార్డు అభివృద్ధి నా లక్ష్యమని బిజెపి పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అత్తెల్లి మనీష అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం కమలం పువ్వుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మార్పు కోసం ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు, మంచినీటి నల్ల కలెక్షన్లు అన్ని సమస్యలు పరిష్కరిస్తానని పదవ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి మనీష అనంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాజాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి ఫిబ్రవరి 6 మనంప్రతినిధి:** సంగారెడ్డి పక్కన కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ అసంపూర్తిగా నిలిచిపోవడంతో శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మార్కెట్ యార్డ్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ఆశీస్సులతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అండదండలతో సంగారెడ్డి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలిపారు సుమారు నియోజకవర్గంలో 82 కోట్ల రూపాయలతో సంగారెడ్డి చరిత్రలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు ఆ పనులు నేడు ఎక్కడ చూసినా కళ్ళకు కనిపిస్తున్నాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సంగారెడ్డి అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు మంజూరైన నిధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని అన్నారు.

కొన్ని పనులు పూర్తిగా రద్దు చేశారని విమర్శించారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కోట్ల 30 లక్షల రూపాయలతో ప్రారంభించిన అద్భుతమైన ఇంటిగ్రేట్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిలిచిపోయిందని విమర్శించారు నిధులు నిలిచిపోవడంతో నేడు మార్కెట్ యాడ్ దయనీయ స్థితిలో ఉందని దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దేనిని ఆయన ఆరోపించారు అంతేకాకుండా సంగారెడ్డి పట్టణ కేంద్రంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మినీ హౌస్ వాళ్ళు ప్రభుత్వ స్థలాల్లో కాంపౌండ్ వాల్ దాదాపు100 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయాయని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి పై ప్రత్యేక శ్రద్ధతో 50 కోట్ల రూపాయలను స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద అందించారని గుర్తు చేశారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఒక్క నయా పైసా కూడా సంగారెడ్డికి తీసుకురాలేదని ప్రభుత్వం పై విమర్శించారు. ఈ జిల్లాకే చెందిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా సంగారెడ్డిని సందర్శించలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సంగారెడ్డికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఒక కొత్త అభివృద్ధి పని ప్రారంభించలేదని టిఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులను మాత్రమే ఆపేసిందని ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా మనిపడ్డారు సంగారెడ్డిని జిల్లాగా మార్చింది టిఆర్ఎస్ అని 510 కోట్ల తో మెడికల్ కళాశాల డయాలసిస్ సెంటర్ వెల్నెస్ సెంటర్ మాతా శిశు సంక్షేమ కేంద్రం కమ్యూనిటీ భవనాలు యోగ భవనం డ్వాక్రా భవనం 50 కోట్ల హెచ్ఎఫ్ నిధులు 44 కోట్ల అమృత నిధులు 8.6 కోట్ల ఇరిగేషన్ నిధులు 23.11 కోట్ల పంచాయతీరాజ్ నిధులు తెచ్చి అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం ఏందని గుర్తు చేశారు ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు వైకుంఠధామాలు రోడ్లు విస్తరణ సెంట్రల్ లైటింగ్ ఫిష్ మార్కెట్ ఓపెన్ జిమ్ చిల్డ్రన్ పార్క్ మున్సిపల్ పార్క్ పబ్లిక్ టాయిలెట్స్ ఇవన్నీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో హాయంలో జరిగాయని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి కోసం ఒక్కటైన మంచి పని చేసిండా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ఇన్చార్జి రాజనర్స సోమిరెడ్డి మనోహర గౌడ్పాల్గొన్నారు



## ఎన్.హెచ్ 167కే భూసేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

- జాతీయ రహదారి భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.

**ఉమ్మడి మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 (మనం బ్యూరో):** నాగర్ కర్నూల్ జిల్లాలో 167 కే జాతీయ రహదారి అవసరమైన చివరి దశలో ఉన్న కొల్లాపూర్, నాగర్ కర్నూల్ పరిధిలో ఉన్న భూ సేకరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పురోగతిని, పరిహార చెల్లింపులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ, జాతీయ రహదారి శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖల అధికారులతో భూ సేకరణ, నిర్మాణ పురోగతి పనులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న చివరి దశ భూసేకరణలో జాప్యం చేయకుండా మానవీయ కోణంలో రైతులకు లాభాలు వివరించి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు, ప్రాంతాల వారిలో అవసరమైన భూసేకరణలో సమస్యల వివరాలను కలెక్టర్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవో లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ జాతీయ రహదారి నిర్మాణ పనుల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశీ ఇటికాల భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు వంటివి అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి త్వరితగతిన న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాతీ రహదారి భూ సేకరణ అధికారి సత్యనారాయణ, డిఈ రమేష్ బాబు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ఆర్డీవోలు, సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసే అవకాశం కల్పించండి



- 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్

**చేవెళ్ల, ఫిబ్రవరి 6( మనం న్యూస్):** మున్సిపాలిటీ ఎన్నికల్లో తనను ఓటర్లు ఆశీర్వదించి గెలిపిస్తే 14వ వార్డును అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మద్దెల శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా 14 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం డ్రైనేజీ విద్యుత్ మంచినీటి సిసి రోడ్లు తో పాటు వార్డ్ లో ఉన్న మౌలిక వస్తువులు కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకే తలమానికం పోలీస్ క్రీడా మైదానం





## గుట్టను గ్రౌండ్ గా మార్చిన సిఐ అభినందనీయులు

## యువత క్రీడలవైపు దృష్టి సారించాలి

## రెండవ సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంబించిన కలెక్టర్

## పాల్గొన్న జిల్లా ఎస్ పి, ఏఎస్పి

**చర్ల, ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లెనిన్ కాలనీ గ్రామ సమీపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోలీస్ క్రీడా మైదానం జిల్లాకే తలమానికమని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో 400 మీటర్ల ట్రాక్ కలిగిన నూతన క్రీడా మైదానంలో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి రెండవ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. ముందుగా నూతనంగా నిర్మించిన పోలీస్ గ్రౌండ్ మైదానాన్ని ఎస్పీతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఫుట్బాల్, వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి వాలీబాల్ పాడారు. అనంతరం జిల్లా క్రీడల అధికారి పరందామరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. పనిచేయాలన్న తపన ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని చర్ల క్రీడా మైదానం నిరూపించిందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే అద్భుతమైన మైదానాన్ని నిర్మించిన ఘణత సీఐ రాజువర్మ ఎస్ఐ లు నర్సిరెడ్డి, కేశవ్ లదేనని వారు అభినందనీయులని ప్రశంసించారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా 400 మీటర్ల ట్రాక్ తో కూడిన మైదానం నిర్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. చర్ల సిఐ లాగా జిల్లాలో ఇంజనీరింగ్ అది అధికారులు పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి తదితర ఇంజనీరింగ్ విభాగాల ఇంజనీర్లు సీఐ నుండి నేర్చుకోవాల్సిన విషయం ఎంతో ఉందన్నారు. ఆయన నిస్వార్ధంగా పనిచేసే నాణ్యమైన క్రీడా మైదానాన్ని నిర్మించారని, ఈ గౌరవం ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. క్రీడా మైదానాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవకాశం ఉన్నప్పుడల్లా ఉదయం, సాయంత్రం వేళల్లో మైదానానికి వచ్చి ఆటలాడుకోవాలని సూచించారు. ప్రతి మండలం నుండి అన్ని క్రీడా అంశాలలో ఒక ఉత్తమ టీం ను తయారు చేయాలని, ఇందులో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. తనను మైదానం ఎంతో ఆకట్టుకున్నదని, ఇకపై చర్లకు వచ్చిన ప్రతిసారి గ్రౌండ్ ను సందర్శించి రన్నింగ్ ప్రాక్టీస్ చేస్తానని పేర్కొన్నారు. మైదానంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చేపడతామని వెల్లడించారు.

ముందుగా క్రీడాకారులకు ఉపయోగపడేలా టాయిలెట్స్, నీటి వసతి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతరం విడతలవారీగా మైదానాన్ని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ చర్లకు వస్తే తన సొంత ఇంటికి వచ్చినట్లు ఉంటుందని, భద్రాచలం ఏఎస్పీగా పనిచేసిన సందర్భంలో ఈ మండలంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలు, మావోయిస్ట్ ల వైప దృష్టి మరల్చకుండా వారి మనసును క్రీడల వైపు మళ్లించేందుకు ఈ మైదానాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. సిఐ రాజు వర్మ గుట్టను మైదానంగా మలచిన తీరు అద్భుతమని, ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. కాంట్రాక్టర్లు సంతోష్, శరత్ లు అగ్రిమెంట్ కాకుండా, ఒక రూపాయి కూడా తీసుకోకుండా గ్రౌండ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువతీ, యువకులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర జాతీయస్థాయిలో ప్రతిభ కనపరచడం ద్వారా మండలానికి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆకాంక్షించారు. భద్రాచలం ఏ ఎస్ వికే సింగ్ మాట్లాడుతూ క్రీడాకారులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని, తద్వారా జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సిఐ రాజు వర్మ మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం నుండి ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనడాన్ని స్ఫూర్తిగా తీసుకొని మారుమూల ప్రాంతాల్లోని యువతకు క్రీడా ప్రాంగణం ఉండాలని, తద్వారా చెడు మార్గం వైపు పయనించకుండా చూడాలన్న ఉద్దేశంతో ఇక్కడ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.

గుట్టను గ్రౌండ్ గా మార్చే సందర్భంలో అనేక మంది ఇది సాధ్యమా అని ప్రశ్నించారని అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించామని సభికుల హర్షధ్వానాల నడుమ వెల్లడించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని, అటువంటి వారు జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. పరీక్షలలో ఫెయిల్ అయినంత మాత్రాన ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు. ఆటలపై దృష్టి పెడితే మానసిన దృఢత్వం లబిస్తుందని తద్వారా మనోస్థైర్యం పెరిగుతుందని తెలిపారు. స్థానికులకు కలకాలం ఉపయోగపడేలా మైదానాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ క్రీడా ప్రాంగణాన్ని నిర్మించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానానికి సహకరించిన కాంట్రాక్టర్లు సంతోష్, శ్రీకాంత్, స్థానికులు ధనికొండ వెంకటేశ్వరరావు (చిన్నారి), మల్లాది శ్రీరామ్ మూర్తి, వేణు లను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కనపర్తి ఈదయ్య, మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం




- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- 07, 08 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగం

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 06 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది మరియు సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండటం వలన పోలింగ్ రోజున తమ స్వంత పోలింగ్ స్టేషన్లో ఓటు వేయలేని సిబ్బంది ప్రజాస్వామ్య హక్కును కోల్పోకుండా ఉండేందుకు, కండక్ట్ ఆఫ్ ఎలక్షన్ రూల్స్ 1961 లోని రూల్ 27 ఎ, రూల్ 28 మరియు, రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్ 1951 లోని సెక్షన్ 60 ప్రకారం ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాలలో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 07 మరియు 08 తేదీల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకో వచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి, ఉద్యోగ గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్) మరియు ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా గోప్యతతో, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడుతు ందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమ ప్రజాస్వామ్య హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఇందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినదని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. నిర్ణీత తేదీల్లో అందరూ వ్యక్తిగతంగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# మహారాష్ట్రలో ఎన్ కౌంటర్

- ముగ్గురు మావోయిస్టుల మృతి
- సి 60 జవాన్ మృతి, మరొకరికి గాయాలు

**చర్ల, ఫిబ్రవరి 6 (మనం న్యూస్) :** మహారాష్ట్ర లోని గడ్చిరోలీ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య గురువారం రాత్రి జరిగిన ఎదురుకాల్పులలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందగా సి 60 జవాన్ దీపక్ చిన్న మాండవి మృతిచెందారు. మరొక జనాన్ జోగా మడివికి తీవ్రగాయాలయ్యాయి. మావోయిస్టుల కొరకు గడ్చిరోలి జిల్లా లహేరి తాలుకా దమ్రాంచ అటవీప్రాంతంలో ల సి 60 కమాండోలు గాలింపు చేపడుతుండగా మావోయిస్టులు తారసపడటంతో ఇరువైపులా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా వారిలో ఒక మహిళ ఉన్నారు. వీరిని గుర్తించాల్సి ఉంది. ఎన్ కౌంటర్ లో జవాన్ దీపక్ చిన్న మాండవి, జోగా మాండవిలు గాయపడ్డారు. వీరిని చికిత్స కొరకు హెలికాప్టర్ ద్వారా భుమ్రాగడ్ లోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వీరిలో చికిత్స పొందుతూ దీపక్ మృతి చెందగా జోగాను మెరుగైన చికిత్స కొరకు గడ్చిరోలీ జిల్లా వైద్యశాలకు తరలించగా ప్రస్తుతం కోలుకుటుం న్నారు. సంఘటనా ప్రాంతం నుండి భద్రతా బలగాలు ఏకే 47, ఎస్ ఎల్ ఆర్ లను స్వాదీన పరుచుకున్నారు.

# పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 06 (మనంప్రతినిధి):** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని , ఎన్నికల కోడ్ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు.

శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఆర్ఎల్డీ సమావేశం

## ఫుట్‌బాల్ గుర్తుకే ఓటు వేయాలని నేతల విజ్ఞప్తి

## పాల్గొన్న ఎక్స్ ఎమ్మెల్సీ ఆర్ ఎల్ డి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్



**చుంచుపల్లి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్):** కొత్తగూడెం లో రాష్ట్రీయ లోక్ దళ్ కార్యాలయం లో, దిలీప్ కుమార్ కపిలవాయి ఎక్స్ ఎంఎల్సీ రాష్ట్రీయ లోక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, కట్టా సతీష్ జిల్లా అధ్యక్షులు ఇతర రాష్ట్రీయ లోక్ దళ్ నేతలు స్థానిక చుంచుపల్లి లో గల ఆర్ఎల్డీ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దిలీప్ కుమార్ ఎక్స్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ 15 స్థానాలలో స్థానిక సంస్థలలో పోటీ చేస్తోందని, ఆర్.ఎల్.డీ కి ఎన్నికల చిహ్నంగా ఫుట్బాల్ కేటాయించబడిందని తెలిపారు. ముఖ్యంగా కొత్తగూడెంలో ముగ్గురు అభ్యర్థులు బరి లో ఉన్నారు అని ఇక్కడి ప్రజలు ఫుట్బాల్ గుర్తుకే ఓటు వేసి ఆర్.ఎల్.డి అభ్యర్థులను గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో బి ఆర్ ఎస్ను మించి పోయిందని, శ్రీ రేవంత్ రెడ్డి లాంటి అసమర్ధ ముఖ్యమంత్రిని తన సుదీర్ఘ అధికార మరియు రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రభుత్వం దెగ్గర సక్షేమ పథకాలకు ఒక్క రూపాయి లేదని వచ్చే డబ్బు అంత స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వానిదే అని ఈ స్థానిక ఎన్నికలలో ప్రజలు రేవంత్ రెడ్డి అహంకారంపై దెబ్బకొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. సింగరేణి సంస్థను మూసి వేయాలని తద్వారా పర్యావరణం అడవులు వన్య ప్రాణులు కాపాడబడతాయని లేకపోతే కొత్తగూడెం మణుగూరు భద్రాచలం రాజస్థాన్ ఎడారి లాగా మారతాయి అని అన్నారు. సంస్థను నడపదలుచుకుంటే 51% వాటా సింగరేణి కార్మికులకు ఇవ్వాలని మిగిలిన 49% కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటా తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆర్ ఎల్డీ ఉపాధ్యకులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ తరువాత కాంగ్రెస్ హయాంలో విద్య, వైద్య, ఉపాధి రంగాలు దారుణంగా దెబ్బతిన్నాయని, కొత్తగూడెం మణుగూరు భద్రాచలం లాంటి ట్రైబల్ ఏరియా లో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయింపులు లేవని, బొగ్గు వాటాల పంచాయితీలతో మంత్రులు బహిరంగంగా తన్నుకుంటున్నారని ఈ సంధు2ౖ అభ్యరుడి('మంచి - ఈశిసంపల్లి మౌనిక (5 ఎన్ ఓ పి ఆర్ ఓ టి ఓ)సంధర్భంగా ఈ సమావేశంలో ఆర్ ఎల్డీ యువత అధ్యకుడు రాఠీ కువ 3 రాజ్ కుమార్ రెడ్డి, మీడియా , మీడియా కోఆర్డినేటర్ గౌర బీరప్ప, ఆర్ ఎల్డీ రాష్ట్ర ట్రెజరర్ గిరి కుండే, కట్టా సతీష్ ఆర్ ఎల్డీ జిల్లా అధ్యక్షులు, ప్రసాద్ యాగంపూడి స్టేట్ జనరల్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు. మరియు సందర్భంగా మాట్లాడుతూ స్థానిక కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆర్ఎల్డీ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈసంపల్లి మౌనిక 56 వ వార్డు మరియు పింజారా బ్రహ్మానందరావు 42వ వార్డు లో ఆర్ ఎల్ డి పార్టీ తరపున పోటీ చేస్తున్నారని ఫుట్బాల్ గుర్తుని కేటాయించడం జరిగిందని స్థానిక కొత్తగూడెం ప్రజలు ఈ రెండు డివిజన్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సమావేశంలో తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

- పోలీస్ కమిషనర్

**ఖమ్మం, ఫిబ్రవరి 6(మనం న్యూస్):** ఫిబ్రవరి11 తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మున్సిపాలిటీ ప్రాంతాలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి ఫిబ్రవరి 11 న ఎన్నికలు ముగిసే వరకు మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. అదేవిదంగా ఫిబ్రవరి 13 న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

# ప్రజా సేవకుడు...తలుగు అనిల్



## ప్యాన్ బస్తీ అభివృద్ధికి కేరాఫ్ తలుగు అనిల్

## సమస్య ఉందంటే చాలు వెంటనే పరిష్కారం

## చేసే అభివృద్ధిని తట్టుకోలేక...పలువురు బురదజల్లే ప్రయత్నం

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 06 (మనం న్యూస్ ):** ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీచేసి గెలిసి కౌన్సిలర్ అనే పదవికి పూర్తిగా న్యాయం చేసాడనే చెప్పుకోవచ్చు ప్యాన్ బస్తీ ప్రజల సమస్యల పై నిరంతరం కృషి చేస్తూ ఆయన ప్రత్యార్థులు ఎన్నో అవమానాలను సైతం లెక్కచేయకుండా ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సమస్యలను పరిస్కరిస్తున్న 'ప్రజా సేవకుడై' ప్రజల వెంటనడుస్తు ప్యాన్ బస్తీ ప్రజల సమస్యల పై పోరాటాలు చేసి ప్రజలకు అండగా నిలుస్తున్న తాజ మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్...

కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ ప్యాన్ బస్తీని అభివృద్ధికి కేరాఫ్ గ మారుస్తున్న మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్ అని బస్తీ ప్రజలు తెలిపారు. బస్తీలో ఉంటున్న కుటుంబాలకు ఏదైనా సమస్య ఉందంటే వెంటనే పరిష్కరిస్తూ ఒక పెద్ద అన్నలా ధైర్యం చెప్తున్నాడని బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేసే అభివృద్ధి తట్టుకోలేక అనిల్ ప్రత్యార్థుల్లో కొంతమంది ఆయను టార్గెట్ చేసి బురదచాల్లే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్తీలో అనిల్ చేసే అభివృద్ధి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి. బస్తీలో నెల రోజులుగా కిన్నెరసాని పంపు రావడం లేదని ఎవరికి చెప్పిన పట్టించుకోవడంతో బస్తి ప్రజలు నీళ్ల సమస్య పరిష్కారం కోసం మాజీ కౌన్సిలర్ అనిల్ దృష్టికి తీసుకు వెళ్లారు.

ఆయన వెంటనే స్పందించి సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టిలో తీసుకువెళ్లి మున్సిపల్ సిబ్బంది సహకారం సాయిబాబా ఆలయం ముందున్న కిన్నెరసాని పైప్ లైన్ లో పేరుకుపోయిన చెత్తను తొలగించి బస్తీ ప్రజల సమస్య పరిష్కరించాడని అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. జీవో నెంబర్ 76 ద్వారా 204 అర్హులైన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇప్పించి వాళ్ళ గుండెల్లో దేవుడిగా నిలిచాడు. రూ 70లక్షలతో వార్డు లో కొత్త డ్రైన్ లు నిర్మించి డ్రైనేజి సమస్యలు లేకుండా చేసారు. రూ 1.40 లక్షల తో బస్తీలో మట్టిరోడ్లు లేకుండా నూతన సిమెంట్ రోడ్లను నిర్మించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాడు. 25 నూతన కరెంటు పోల్లు స్థాపించి బస్తీలో వెలుగులు నింపారు. సమాజంలో జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా బస్తీ కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి ఇటువంటి ప్రమాదపు ఘటనలు జరగకుండా భద్రతను నెలకొల్పాడు.

**మా అమ్మకి ఒక్క అవకాశం కల్పించండి : ఎన్నికల ప్రచారంలో మాజీ కౌన్సిలర్ అనిల్**

పార్టీలు మోసం చేసి టికెట్ రాకుండా చాలా జాగ్రత్తగా తోడేళ్ల వ్యూహం రచించారు మన 13వ డివిజన్ అందరికీ సేవ చేయడానికి మరోసారి స్వతంత్ర అభ్యర్థిని గా మా అమ్మ తలుగు శాంతను స్వాతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు తీసుకొస్తున్నాను నేను చేసిన ఈ ఆరు సంవత్సరాల అభివృద్ధికి సంక్షేమాని డివిజన్ ప్రజలు గుర్తించి పార్టీతో సంబంధం లేకుండా మరోసారి భారీ మెజార్టీతో ఉంగరం గుర్తుకే ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించి మిగతా పార్టీ లకు తగిన గుణపాఠం చెప్తారని ఆశిస్తున్నాను. ప్రచారంలో తలగు అనిల్ మాట్లాడుతూ పార్టీలను చూసి ఓటు వేయడం కాదు కానీ అభివృద్ధి ఎవరి ద్వారా జరుగుతుందో వారికే అందలమెక్కించాలని అన్నారు. ఏ పార్టీ మద్దతు లేకుండానే ఓటర్ల తరుపున ఆదరిస్తారని నమ్మకంతోనే బరిలో ఉన్నానని ప్రజలు స్వాతంత్ర అభ్యర్థి గా నిలుచున్న తలుగు శాంత (సీరియల్ నెంబర్ 06) ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించాల్సిందిగా అనిల్ అభ్యర్థించారు.13వ డివిజన్ మున్సిపాలిటీ లో మోడల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో స్వాతంత్ర ప్రచార అభ్యర్థితో పాటు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్న పాలకపక్షం

## చోద్యం చూస్తున్న రాష్ట్ర ఎన్నికల సంఘం

- ముస్సిపల్ ఎన్నికల్లో రాజకీయ వేధింపులకు తెరతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం : డా. దాసోజు శ్రావణ్

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ నిబద్ధత పూర్తిగా క్షీణించిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీ అహంకారంతో, నిరంకుశంగా నిర్వహించబడుతున్నాయని ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రావణ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలు అత్యంత దుర్మార్గంగా, హేయమైన రీతిలో సాగుతున్నాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ ఎన్నికలను ప్రహసనంగా మార్చేశారని విమర్శించారు. పాలకపక్షం విచ్చలవిడిగా డబ్బులు పంచుతుంటే, రాష్ట్ర ఎన్నికల సంఘం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘం, పోలీసులు ప్రేక్షకుల్లా మారారని, చట్టం అమలు చేయాల్సిన వారు చేతులు ముడుచుకుని కూర్చున్నారని దుయ్యబట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ దాడులు, బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావును మంచిర్యాల జిల్లాలో ఎన్నికల ప్రచారం చేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎన్నికలు సజావుగా జరిగే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ఎన్నికలు నిర్వహించలేని స్థితిలో ఉంటే, అధికార కాంగ్రెస్ పార్టీ గెలిచిందని సర్టిఫికెట్లు ఇచ్చేసి ఎన్నికల సంఘం మూసేసినా సరిపోతుందనే స్థాయిలో పరిస్థితులు తయారయ్యాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోదాడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మామిడి దివ్యను కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. అక్కడ బీఆర్ఎస్ హిందూ అభ్యర్థిని బురఖా కప్పి లోపలికి తీసుకెళ్లి నామినేషన్ ఉపసంహరణ చేయించి, కాంగ్రెస్ అభ్యర్థిని ఏకగ్రీవంగా గెలిపించడం ప్రజాస్వామ్య హత్యేనన్నారు. స్పీకర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించి కాంగ్రెస్ కండువాలు కప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. కంచె చేనును మేసినట్లుగా వ్యవహరిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించి మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలుక తోలు ఎంత రుద్దినా నలుపు నలుపే అన్నట్లుగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషలో ఎలాంటి మార్పు లేదని అన్నారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం దుర్మార్గమని విమర్శించారు. ముఖ్యమంత్రి భాషపై ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల సంఘం, పోలీసులు గుడ్డి గుర్రం పళ్ళు తోమినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి మల్లారెడ్డిపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరెకేపూడి గాంధీ ప్రజల దృష్టిలో పార్టీ మారినా, స్పీకర్ దృష్టిలో మాత్రం పార్టీ మారలేదని చెప్పి, అదే వ్యక్తిని నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్గా నియమించడం రాజకీయ ద్వంద్వత్వానికి నిదర్శనమన్నారు. డిఫెక్షన్ పిటిషన్‌లో ఎమ్మెల్యే గాంధీ పార్టీ మారలేదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆయనను పార్టీ ఇంచార్జ్గా నియమించడం రాజకీయ వ్యభిచారమేనని ఆరోపించారు. బుట్టంగారి మాధవ




రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ అంశంపై స్పందిస్తూ, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని, పార్టీ సహేతుకమైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుకుంటున్నది రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడారో ప్రజలకు తెలుసన్నారు. బీసీ సంఘాలు రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ధర్నాకు పిలుపునిస్తే, పాల్గొనే మొదటి వ్యక్తి నేనేనని స్పష్టం చేశారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం చేసే వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# ఒక్క రూపాయి ఇవ్వలేదు?

- సిగాచీ మృతుల కుటుంబాలకు పరిహారమే ఇవ్వలేదు?
- రూ.1 కోటి పరిహారం.. ఇచ్చినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా?
- సీఎం రేవంత్‌కి హరీశ్ రావు సవాల్
- సిగాచీ పరిశ్రమ మాత్రమే రూ.25 లక్షలు ఇచ్చింది
- రేవంత్ రెడ్డివి వట్టి మాటలే : మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, మనం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు ఈ ప్రభుత్వం రూ.1 కోటి పరిహారం ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. బాధిత కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ మాత్రమే రూ.25 లక్షల చొప్పున ఇచ్చిందని అన్నారు. సిగాచీ కంపెనీలో 54 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇస్తామని చెప్పి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి పురుషుల బస్సు ఛార్జీలను రెండింతలు చేశారని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, తాను మంత్రిగా వస్తానని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ డబ్బులు పంపిణీ చేస్తే తీసుకోవాలని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డివి వట్టి మాటలేనని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పేదల వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బుక్క శారద రాజు నాయక్ రాజు నాయక్

- గెలుపే లక్ష్యంగా ప్రచారం

**మేడ్చల్, ఫిబ్రవరి 6(మనంప్రతినిధి):** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధి రావల్ కోల్ రెండవ వార్డ్ బిజెపి అభ్యర్థి బుక్య శారద రాజు నాయక్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తనను గెలిపిస్తే 2వ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానంటూ ప్రజలకు వివరిస్తూ తనను గెలిపించాలి అంటూ గడపగడపకు వెళ్తూ ప్రచారం చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేయాలన్న సంకల్పంతో రావల్ కోల్ లోని 2వ వార్డుకు పోటీ చేస్తున్నట్టు బుక్య శారద రాజు నాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పరిష్కారం కావడం లేదని, ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని 2 వార్డ్ బిజెపి అభ్యర్థి బుక్య శారద రాజు నాయక్ తెలిపారు.



తనను గెలిపిస్తే 2వ వార్డును అనే రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. రెండో వార్డులోని మహిళల మద్దతు తనకు ఉందని,వారి మద్దతుతోనే గెలవబోతున్నానని తెలిపారు. తను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. ఈనెల 11న జరుగు పోలింగ్ లో బిజెపి అభ్యర్థి అయినా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బుక్య శారద రాజనాయక్ కోరారు.

# త్వరలో యావర్ రోడ్ విస్తరణ చేపడతాం

- గతంలో మంత్రిగా ఉన్న మీరు ఎందుకు వెడల్పు చేయలేకపోయారు ?
- జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్న
- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 06 (మనం న్యూస్):** జగిత్యాల రాయికల్ పట్టణ అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన నా లక్ష్యం అన్నారు. జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డులో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మీడియా సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ జ2021 లో జగిత్యాల పట్టణం లో 12 జోన్ల ను 121 సర్వే నంబర్ లు మార్చానని తెలిపారు. యావర్ రోడ్డు పక్కన సముదాయాలను రెసిడెన్షియల్ ,కమ్యూనికేషన్ జోన్ నుండి కమర్షియల్ జోన్ గా మార్చడం




జరిగిందన్నారు. యావర్ రోడ్డు ను 100 ఫీట్ల రోడ్డుగా మార్చడం జరిగిందనీ, జగిత్యాల పట్టణం లో జోన్ల మార్పు తో చట్ట బద్ద అనుమతులు వస్తున్నాయన్నారు. కోరుట్ల మెట్పల్లి 1997- 98 లో 100 ఫీట్ల రోడ్డు గా మార్చారు. జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్డు విస్తరణ.. కోరుట్ల మెట్పల్లి లో 100 ఫీట్లు చేసిన 27 ఏండ్ల తర్వాత 2024 లో సీనియర్ నాయకులు కలెక్టర్ కు ఉత్తరం రాసారు..రాష్ట్రం నుండి 100 కోట్ల అంచనా వచ్చింది అని చెప్పారు.. గతంలో మంత్రి గా ఉండి ఎందుకు చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి యావర్ రోడ్డు విస్తరణ తీసుకెళ్లడం జరిగింది. టిడిఆర్ ట్రాన్స్ ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ లో భూమి కోల్పోతున్న యజమానులకు టి డి ఆర్ ద్వారా నష్టపరిహారం చెల్లిస్తారని తెలిపారు. అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. నిన్న గుమ్లాపూర్ సభలో ముఖ్య మంత్రి యావర్ రోడ్డు విస్తరణ , ఇంటిగ్రేడ్ స్కూల్ ,కేంద్రీయ విద్యాలయం ,మినీ స్టేడియం కు వాలంతరి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి,నిర్మాణం జాప్యం కారణం సీనియర్ నాయకులు మీరు కాదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ లపై ప్రెస్ మీట్ లు పెట్టి అభివృద్ధి అడ్డం పడే వ్యక్తిత్వం నాది కాదు. సీనియర్ నాయకులు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారు ప్రజలను తప్పు దోవ పట్టించడం తగదు. మంత్రులు ఎమ్మెల్యేల వద్ద పనులు చేయించుకొని ప్రభుత్వం తో కలిసి ప్రజలకు పనిచేసే కౌన్సిలర్ లను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది ఆలోచన చేయాలని కోరారు. యావర్ రోడ్డు విస్తరణ హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి జగిత్యాల జిల్లా,నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్ దామోదర్ రావు గోలీ శ్రీనివాస్ సురేందర్ రావు రౌతు గంగాధర్ చెట్పల్లి సుధాకర్ కోల శ్రీనివాస్ గోడిసెల గంగాధర్ బ్రహ్మాండభేరి నరేష్ రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసరావు ఢిల్లీ రామారావు బోనగిరి నారాయణ బోడ్ల జగదీష్ రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష



- రూ. 6లక్షల జరిమానా

**తిరుపతి, ఫిబ్రవరి 6 మనం న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా తగిన సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 05/2016 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా కరకంబాడీ రిజర్వు ఫారెస్ట్ బీటు పరిధిలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు రాష్ట్రం, తిరువన్నామలై జిల్లా కు చెందిన శివమూర్తి సేతు, తిరుపతి శివమణి కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న దర్యాప్తు అధికారులను, కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# భక్తుల సేవే మహద్భాగ్యం

### టీటీడీ నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన ముద్దాడ రవిచంద్ర



**తిరుమల, ఫిబ్రవరి 6, మనం న్యూస్ :** శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే మహద్భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ నూతన ఈవో ముద్దాడ రవిచంద్ర తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు .తరువాత టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందుగా ఆయన క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఈవోకు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ బోర్డు, భక్తుల సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో భక్తులకు చక్కని సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

అటు తరువాత ఆయన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో,తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

# లడ్డూ నెయ్యి కల్తీపై నిజాలు బయటపడుతున్నాయి

- మొదట కల్తీ లేదన్న వైసీపీ, ఇప్పుడు సిట్ రిపోర్ట్ తర్వాత మాట మార్పు
- శాప్ ఛైర్మన్ రవి నాయుడు

**తిరుపతి, ఫిబ్రవరి 6(మనంన్యూస్) :** మొదట అసలు కల్తీనే జరగలేదు అని ప్రకటించిన వైసీపీ నాయకులు, పోలీసులపై నమ్మకం లేదంటూ సుప్రీం కోర్టు వరకు వెళ్లి, అక్కడ సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయించేలా పరిస్థితి తీసుకువెళ్లారని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. ఆయన శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సిట్ ఏర్పడిన తరువాత సమర్పించిన సప్లిమెంటరీ రిపోర్టును కోర్టులో ఫైల్ చేసిన ఐదు నిమిషాల్లోనే కల్తీ లేదు, అనిమల్ ఫ్యాట్ లేదు అంటూ వైసీపీ నేతలు ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎన్డీడీబీ రిపోర్టుల ఆధారంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారని, ఈ కల్తీ, వినియోగంపై కూడా వివరించారని తెలిపారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బీజేపీ నేతలు మాట్లాడాలని.. చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలపై వైసీపీ నేతలు రివర్స్ అటాక్ చేస్తున్నారని అన్నారు. ఎన్డీబీ రిపోర్ట్సు చదివి వినిపిస్తే చంద్రబాబు నాయుడుని దైవద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని భక్తుల మనోభావాలు దెబ్బతీశారంటూ వైసిపి నేతలు ఆరోపణలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. గతంలో పరకామణి దొంగతనం సెటిల్మెంట్ విషయంలో అదే వైసీపీ నేతలు దొరకతనం చేసిన వ్యక్తిని పరమభక్తుడిగా కీర్తించిన విషయాన్ని రవి నాయుడు గుర్తు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న విజయ్ భాస్కర్ రెడ్డి గారు కోర్టులో అప్రూవర్గా మారి, తనకు రూ.75 లక్షల లంచం వచ్చిందని, 8 గ్రాముల బంగారు నాణెం తీసుకున్నానని, అందులో రూ.30 లక్షలు తిరిగి విచ్చేస్తున్నానని ఒప్పుకున్నప్పటికీ నిజాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు తాను ఒక్కడే భక్తుడినని ఎక్కడా చెప్పలేదని, తాను సామాన్య భక్తుడిగా తిరుపతిలో పుట్టి పెరిగానని మాత్రమే చెప్పారని, అయినప్పటికీ ఆయన మాటలను వక్రీకరిస్తున్నారని విమర్శించారు.

బాంబ్ బ్లాస్ట్ ఘటనలో ప్రాణాలతో బయటపడినది స్వామివారి కృప వల్లేనని చంద్రబాబు నాయుడు స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. టీటీడీ నిబంధనల ప్రకారం ఇతర మతస్తులు దర్శనానికి వచ్చినప్పుడు ఆచారాలను పాటించాలి సంతకం చేయాల్సి ఉంటుందని, జగన్మోహన్ రెడ్డి ఆ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు పక్కనే ఉన్న కరుణాకర్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. మొదట కల్తీ జరగలేదని చెప్పిన సుబ్బారెడ్డి గారు, తాజాగా సిట్ రిపోర్ట్ ఆధారంగా కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని తెలిపారు.




రిపోర్టులో పామ్ ఆయిల్, ఫిష్ ఆయిల్, వెజిటబుల్ ఆయిల్ కలిసినట్టు స్పష్టంగా ఉందని, అనిమల్ ఫ్యాట్ లేదంటున్నా ఎన్డీబీ రిపోర్ట్ ప్రకారం అనిమల్ ఫ్యాట్ కూడా ఉన్నట్టు వెల్లడైందన్నారు. అధికారులపై నెపం నెట్టడం సరికాదని, అప్పటి టీటీడీ చైర్మన్‌గా సుబ్బారెడ్డి, బోర్డు సభ్యులు, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యత వహించాల్సిందేనని అన్నారు.. నిబంధనలను ఎందుకు సడలించారని ప్రశ్నించారు-4 లక్షల లీటర్ల పాల సామర్థ్యం ఉన్న డైరీ అర్హతను ఎందుకు తొలగించారు? టర్నోవర్ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు ఎందుకు తగ్గించారు? అనుభవాన్ని మూడు సంవత్సరాల నుంచి ఒక సంవత్సరానికి ఎందుకు మార్చారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. 20 కోట్లకు పైగా లడ్డూలు భక్తులకు చేరిన ఈ ఘటన కేవలం అవినీతి కాకుండా, భక్తుల విశ్వాసాలపై దాడి, మహా పాపమని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఒక్క క్షమాపణ కూడా చెప్పకపోవడం బాధాకరమన్నారు. ఈ అంశాన్ని డైవర్ట్ చేయడానికి వ్యక్తిగత దూషణలు, ప్రెస్మీట్లు నిర్వహిస్తున్నారని, కానీ ఈ మహా పాపం నుండి ఎవ్వరూ తప్పించుకోలేరన్నారు అలాగే దేశవ్యాప్తంగా పీఠాధిపతులు, మఠాధిపతులు, భక్తులు స్పందించాలని పిలుపునిచ్చారు. ఇది ఒక్క తిరుమల సమస్య కాకుండా, ఇతర ప్రసిద్ధ ఆలయాల పవిత్రతకు సంబంధించిన పెద్ద అంశమన్నారు. స్వామివారి పవిత్రతను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరైనా తప్పు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని, ఈ వ్యవహారాన్ని చివరి వరకు తీసుకెళ్లి నిజాలను బయటపెడతామని రవి నాయుడు స్పష్టం చేశారు. తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమని తెలిపారు.

# ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం: సుప్రీంకోర్టు



**ఢిల్లీ, ఫిబ్రవరి 6:** అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోరు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది.

మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది.

ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## చైనాకు వెళ్తున్న నౌక.. మర్చంట్ నేవీ అధికారి అదృశ్యం..!



**సింగపూర్, ఫిబ్రవరి 6:** మారిషస్ సమీపంలో ఓ నౌకలో విధుల్లో ఉన్న భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి అదృశ్యమయ్యారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆ అధికారిని ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రోగా గుర్తించారు.

బాధితుడి కుటుంబసభ్యులు పేర్కొన్న వివరాల ప్రకారం.. గతేడాది జులైలో ఒక ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలో సార్థక్ ఉద్యోగంలో చేరారు. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగివస్తోంది. ఫిబ్రవరి 2న తల్లిదండ్రులు, స్నేహితులతో అతడు వీడియో కాల్లో మాట్లాడాడు. తర్వాత రోజు అతడిని సంప్రదించేందుకు బాధితుడి తల్లి ప్రయత్నించగా సాధ్యపడలేదు. సార్థక్ కన్పించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై బాధితుడి తల్లి స్పందిస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని, తమ కుమారుడిని త్వరగా ఇంటికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై త్వరగా విచారణ ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించాయి. ఇక, సార్థక్ ఫిబ్రవరి 3న తన క్యాబిన్‌లోకి వెళ్లినట్లు రికార్డుల్లో ఉందని కంపెనీ అధికారులు తెలిపారు. నౌక మొత్తం గాలించినా అతడి ఆచూకీ తెలియరాలేదన్నారు. సముద్ర ప్రాంతంలో తనిఖీలు ప్రారంభించామన్నారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్..

### ముగ్గురు మావోయిస్టులు మృతి



**చర్ల, ఫిబ్రవరి 6:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మరోసారి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరుగుతున్న ఈ ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో నిన్న రాత్రి నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. ఇక, మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాదవి (38) తీవ్రంగా గాయపడ్డారు. అతడిని హెలికాపర్‌లో భమ్రాగఢ్‌లోని ఆస్పత్రికి తరలించగా, అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

## 800 మంది మిస్సింగులు

### స్పందించిన ఢిల్లీ పోలీసులు



**ఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఢిల్లీలో 800 మందికి పైగా మిస్ అయ్యారంటూ ఆంగ్ల మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి. 15 రోజుల వ్యవధిలోనే వారంతా అదృశ్యమయ్యారని వాటి సారాంశం. ఆ వార్తలపై తాజాగా ఢిల్లీ పోలీసులు స్పందించారు. ''ఢిల్లీలో వ్యక్తులు తప్పిపోతున్నారనే వార్తలకు పెయిడ్ ప్రమోషన్స్ కారణమని మేం గుర్తించాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఇలాంటి ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం'' అని పోలీసులు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు.

గత ఏడాదితో పోలిస్తే.. కనిపించకుండా పోయినవారి సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేదని పేర్కొన్నారు. 2026లో నమోదైన కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని చెప్పారు. అలాగే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కానీ తాజా గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. ఢిల్లీ పోలీసు విభాగం డేటాను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియాల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 మధ్యలో సగటున రోజుకు 54 మంది కనిపించకుండా పోయారని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ లెక్కన 800 మందికిపైగా మిస్ అయ్యారని.. అందులో 509 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించాయి. కొంతమందిని గుర్తించినట్లు తెలిపాయి. దీనిపై ఆమ్‌ఆద్మీపార్టీ విమర్శలు చేసింది. తప్పిపోయిన వ్యక్తుల నగరంగా ఢిల్లీ మారిందని అధికార బీజేపీని దుయ్యబట్టింది.

## చిక్కుకుపోయిన భారతీయులుగా పరిగణించడం లేదు

### భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్



**ఢిల్లీ, ఫిబ్రవరి 6:** ఇరాన్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. భారతీయ విద్యార్థులకు ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నామని, వారితో టచ్‌లో ఉన్నామని అన్నారు. ఈ మేరకు పార్లమెంట్‌కు ఆయన వివరాలు వెల్లడించారు.

''టెహ్రాన్లోని భారత రాయబార కార్యాలయం ఇరాన్‌లో ఉన్న మన విద్యార్థులు సహా పౌరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ.. ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తోంది. అవసరమైన సమయాల్లో సలహాలు ఇవ్వడంతోపాటు తగు సాయం అందిస్తోంది. ఇరాన్ గగనతలం తెరిచే ఉండటం, ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులు నడుస్తున్నందున అక్కడున్న భారతీయులను చిక్కుకుపోయిన వారిగా పరిగణించడం లేదు. అందుకే ప్రత్యేకంగా తరలింపు ప్రక్రియ చేపట్టలేదు. ఇరాన్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం'' అని జైశంకర్ పేర్కొన్నారు. ఇరాన్‌లోని 16 రాష్ట్రాల్లో ప్రస్తుతం తొమ్మిది నుంచి 10వేల మంది భారతీయులు ఉన్నారని జైశంకర్ వెల్లడించారు. వీరిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండగా.. కార్మికులు, యాత్రికులు, పర్యటకులు, వ్యాపారవేత్తలు సహా పలువురు నావికులు ఉన్నారని చెప్పారు. గగనతలం తెరిచే ఉన్నందున.. స్వదేశానికి రావాలని అనుకునే భారతీయులు వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించుకోవాలన్నారు.

## వెంటనే ఇరాన్ వీడండి

### తన పౌరులకు అమెరికా అడ్వైజరీ



**వాషింగ్టన్, ఫిబ్రవరి 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగశాఖ జారీ చేసిన అడ్వైజరీ ఆందోళన కలిగిస్తోంది. 'వెంటనే ఇరాన్‌ను వీడండి' అంటూ యూఎస్ తన పౌరులను అప్రమత్తం చేసింది. ''వెంటనే వీడటం వీలుకాకపోతే.. సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లండి. ఆహారం, నీరు, అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోండి. మీ చుట్టుపక్కల ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు గమనించుకోండి'' అంటూ అడ్వైజరీ జారీ అయింది. అయితే నెటిజన్లు కొందరు ఇది కొత్త అడ్వైజరీ కాదంటూ పోస్టులు పెడుతున్నారు.

ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొంటున్న ఇరాన్.. స్వదేశంలో జరిగిన భారీ నిరసనల నుంచి ఇంకా పూర్తిగా బయటపడలేదు. అడ్వైజరీకి ముందు ఆ దేశ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ మరోసారి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఓ వార్తాసంస్థతో ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ.. ''ఖమేనీ చాలా కలత చెందక తప్పదు'' అని పేర్కొన్నారు. దీంతో అమెరికా దాడులు చేస్తుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. రెండు దేశాల మధ్య అణు చర్చలు ప్రారంభం కానున్న తరుణంలో ఈ ప్రకటనలు రావడం గమనార్హం. ఒమన్‌లో జరగనున్న చర్చల్లో కేవలం అణు అంశాల పైనే కాకుండా, ఇతర విషయాల పైనా సమాలోచనలు జరపాలని ఇరాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

### ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చురకలు



**ఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.

# జనంలోకి జనసేన

- 336 వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు జనసేన ప్రకటన
- కరీంనగర్ జిల్లాలో 56.. మహబూబాబాద్‌లో 5 వార్డుల్లో పోటీ

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి జనంలోకి జనసేన రానుంది. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపునా రాష్ట్ర వ్యాప్తంగా 336 వార్డుల్లో పోటీ చేయనుంది. ఈ మేరకు జనసేన తెలంగాణ పార్టీ శుక్రవారంనాడు పత్రికా ప్రకటనను విడుదల చేసింది.

ఇక, జిల్లాల వారీగా తమ పార్టీ అభ్యర్థులు ఎక్కడా పోటి చేస్తున్నారు? ఎంత మంది పోటీ చేస్తున్నారో? తాజాగా వారి వివరాలను సైతం పేర్కొంది. అయితే, అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 56 వార్డుల్లో, అత్యల్పంగా మహబూబాబాద్ జిల్లాలో 5 వార్డుల్లో పోటీ చేస్తోంది. అయితే, 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా 336 వార్డుల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులు ఆమోదించారని తెలిపింది. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. జనసైనికులు, వీర మహిళలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

**ఏయే జిల్లాలు.. ఎన్నివార్డులంటే?..**

కరీంనగర్‌లో 56, నిజామాబాద్‌లో 48, నల్గొండలో 46, మహబూబ్ నగర్‌లో 44, ఆదిలాబాద్‌లో 39, కొత్తగూడెంలో 22, రంగారెడ్డిలో 21, వరంగల్‌లో 20, మెదక్‌లో 18, ఖమ్మంలో 17, మహబూబాబాద్ లో 5 వార్డుల్లో మున్సిపాల్ ఎన్నికలలో జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు పార్టీ ప్రకటించింది.

## పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

### 30 మందికి పైగా మృతి



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6::** పాకిస్థాన్‌లో భారీ ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. రాజధాని ఇస్లామాబాద్‌లోని షియాలకు చెందిన ఓ ప్రార్థనా మందిరం దగ్గర జరిగిన ఈ ఘటనలో 30 మందికి పైగా మృతి చెందారు. మరో 160 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు.. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఇస్లామాబాద్‌లోని షెహజాద్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రార్థనా మందిరం గేటు దగ్గరకు చేరుకున్న ఓ సూసైడ్ బాంబర్.. ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ ఘటన జరగడంతో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు పాల్పడింది ఎవరనే విషయం తెలియనప్పటికీ.. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధమున్న ఓ విదేశీ పౌరుడు ఈ దాడికి పాల్పడినట్లు స్థానిక పోలీసు అనుమానిస్తున్నారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవకత్ మిర్జియేయెవ్ పాకిస్థాన్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

## అబుధాబీలో రష్యా-ఉక్రెయిన్ చర్చలు



**కీవ్, ఫిబ్రవరి 6:** దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా.. యూఏఈ రాజధాని అబుధాబీ వేదికగా రష్యా, ఉక్రెయిన్‌ల చర్చలు రెండో రోజు కూడా కొనసాగించాయి. అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఈ రెండో రౌండ్ చర్చల్లో ఇప్పటివరకూ ఏయే అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నది అధికారికంగా వెల్లడి కాలేదు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్, ఐరోపాలో నాటో సుప్రీం అలైడ్ కమాండర్ జనరల్ అలెక్సస్ గ్రింకెవిచ్ తదితరులు తాజా చర్చల్లో పాల్గొన్నారు. అబుధాబీలోనే గత నెల్లో జరిగిన తొలి రౌండ్ సమాలోచనల్లోనూ విట్కాఫ్, కుష్నర్ పాల్గొన్న సంగతి గమనార్హం. మరోవైపు- రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఇప్పటివరకూ తమ సైనికులు 55 వేల మంది అమరులయ్యారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. ఇంకా చాలామంది సైనికుల జాడ తెలియరావడం లేదని కూడా పేర్కొన్నారు. తమ రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి మిలిటరీ-మిలిటరీ కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించుకోవాలని రష్యా, అమెరికా తాజాగా నిర్ణయించుకున్నాయి. అబుధాబీలో రష్యా, అమెరికా, ఉక్రెయిన్ సైనిక ఉన్నతాధికారుల మధ్య జరిగిన చర్చల్లో ఈ కీలక అంగీకారం కుదిరింది. అమెరికా ఐరోపా కమాండ్ ప్రకటన విడుదల చేసింది. దీర్ఘకాలిక శాంతి కోసం పనిచేసేందుకు ఇది దోహదపడుతుందని తెలిపింది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభానికి ముందు 2021లో రష్యా, అమెరికా తమ మధ్య ఉన్నత స్థాయి మిలిటరీ-మిలిటరీ కమ్యూనికేషన్‌ను సస్పెండ్ చేసుకున్న సంగతి గమనార్హం.

## అంబేద్కర్ వర్సిటీలో డిజిటల్ రిసోర్స్ సెంటర్‌కు భూమి పూజ



**హైదరాబాద్, మనం ప్రతినిధి :** డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిజిటల్ రిసోర్స్ సెంటర్ (డి.ఆర్.సి.), సెంట్రల్ ఇనిస్ట్రుమెంటేషన్ ల్యాబ్ భవన నిర్మాణానికి వీ.సీ ప్రొ. ఘంటా చక్రపాణి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ డి.ఆర్.సి. భవనాన్ని రూ. 12.9 కోట్ల పీఎం ఉషా నిధులతో నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనవరి 26, 2025న యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అందులో ఈ భవన నిర్మాణం కూడా ఉంది. కాగా పాలనా పరమైన అనుమతులు, నిధుల విడుదల, భావన నిర్మాణ ప్లాన్ రూపొందించుకున్న తర్వాత శుక్రవారం భూమి పూజ చేసినట్లు వెల్లడించారు. సంవత్సర కాలంలోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి అధికారులను, నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. యల్. విజయా కృష్ణా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ జి. పుష్పా, పిఎం. ఉషా ప్రాజెక్ట్ నోడల్ అధికారిణి ప్రొ. పల్లవీ కాబ్డే, డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, అధికారులు ప్రొ. వెంకటరమణ, ప్రొ. భోజు శ్రీను, ప్రొ. రజనీ, డా. భానోత్ ధర్మ, ఎన్.సీ వేణుగోపాల్, ప్రభుత్వ ఇంజనీర్ అనిత, వి.కె.ఆర్. నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ వర్సిటి ఓఎస్‌డిగా ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్**

అంబేద్కర్ వర్సిటి ఓఎస్‌డిగా ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్ నియమితులయ్యారు. అయితే, సోలమన్ ప్రస్తుతం విశ్వ విద్యాలయంలో ఈ.ఎం.ఆర్ఆర్.సి డైరెక్టర్‌గా, 2008లో కామర్స్ విభాగంలో చేరి, అసిస్టెంట్ విభాగ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

# కాంట్రాక్టర్... షాడో చైర్మనా..?



## అందలమెక్కితే... అడ్డేముంది..

పట్టణ మున్సిపల్ అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ పేరుతో నిధులకు గండి పడేనా .?

ఇప్పటికే నాణ్యతలేని పనులతో కోట్ల రూపాయల సంపాదన అంటూ ఆరోపణలు

ఏ పార్టీ అధికారం చేపట్టిన గుత్తేదారుందే హవా

ఆది నుండి కష్టపడ్డ హస్తం పార్టీ అభ్యర్థులు హైరానా

కాంగ్రెస్ పార్టీపై కొందరు కిందిస్థాయి కార్యకర్తల కన్నెర్ర

వార్డు గెలుపే లక్ష్యంగా గులాబీ పార్టీ అభ్యర్థి వ్యూహరచనలు

విజయం నాదే... హస్తం రెబల్ అభ్యర్థి

**సూర్యాపేట ఫిబ్రవరి 06 (మనం ప్రతినిధి) :** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలు విచిత్రంగా మారనున్నాయా అనే సందేహం సర్వత్ర వ్యక్తం అవుతుంది... ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్ బెడద తారస్థాయికి చేరింది... కొన్ని వార్డుల్లో అభ్యర్థులు హస్తం పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీకి బరిలోకి దిగుతుండడం ఆ పార్టీని కలవరపెడుతుంది.... ఎవరు ఊహించని విధంగా... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని... ఓ కాంట్రాక్టర్ సతీమణి... అని ప్రచారం జరుగుతున్న నేపథ్యం... ఆ అభ్యర్థిని.. ఓ వార్డు నుండి... కాంగ్రెస్ పార్టీలో సీనియర్లను సైతం కాదని... చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రచారం చేస్తూ ఆ.. కాంట్రాక్టర్ సతీమణి బరిలో దింపడంతో... కాంగ్రెస్ కిందిస్థాయి క్యాడర్ కి సైతం పార్టీ అధిష్టానం షాక్ ఇచ్చింది... ఈ షాక్ నుండి తేరుకోక..ముందే... ఇదే వార్డులో... ప్రముఖ సీనియర్ వైద్యుడు... బహుజన వర్గాల్లో మంచిపట్టున్న..బీసీ నేత... మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా తగ్గేదేలే అంటూ బరిలోకి దిగడం.. సర్వత్ర చర్చ నీ అంశమైంది... ఇప్పటికే రెబల్ అభ్యర్థిగా.. నిలిచిన ఆ మహిళా న్యాయవాది అభ్యర్థి.. ఈ మూడు రోజులు.. పాటు.. తనదైన శైలిలో లోపాయి కారికంగా గుట్టుచప్పుడు కాకుండా..... ప్రచారం చేసుకుంటూ..వస్తుంది... ఇక పూర్తిస్థాయిలో శనివారం నుండి ప్రచారానికి రంగం సిద్ధం చేస్తున్నారు.... కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం... పార్టీ కార్యక్రమాలలో ఏనాడు మచ్చుకైన కనిపించని... అభ్యర్థికి టికెట్ కేటాయించడమే కాక... ఏకంగా.. మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి అంటూ ప్రచారం చేయడం... కాంగ్రెస్ పార్టీలోనే కొంతమంది క్యాడర్ జీర్ణించుకోలేక పోతున్నారు.. ఇదే విషయాన్ని..బహిరంగంగా తమ అసహనాన్ని వెళ్ళగకుతూ... సన్నిహితుల వద్ద ఇదెక్కడి పద్ధతి అంటూ వాపోతున్నారు.. ఎలాగైనా గెలుపే లక్ష్యంగా... ఇప్పటికే ప్రధాన ప్రతిపక్ష గులాబీ పార్టీ అభ్యర్థి.. ప్రచారంలోదూసుకుపోతుండటం... మరో పక్క కాంగ్రెస్ పార్టీ... మహిళ రెబల్ అభ్యర్థి... ప్రచారం నిర్వహించడం...కోసమేరుపు...అధికార పార్టీ గుర్తుపై.. బరిలోకి దిగిన.. సదరు కాంట్రాక్టర్ సతీమణి.. కేవలం.. ఓటరు రాబట్టుకోవాలంటే... డబ్బులే ప్రధాన అంశంగా... మారింది అనడంలో సందేహం లేదు... ఎందుకంటే పరిస్థితి నిశ్చితంగా గమనిస్తే... కనీసం పార్టీలో... సభ్యత్వం.. లేకపోగా ప్రజలతో.. సత్ సంబంధాలు... లేకపోవడం... కనీసం సేవా కార్యక్రమాలు చేసి గుర్తింపు కూడా... కనుచూపు మేర కనపడకపోవడం... తీరును చూస్తే... కేవలం.. కాసులతో తప్ప... వార్డు ప్రజల.. ఆశీర్వాదంతో గెలవలేని పరిస్థితి.. ఏర్పడిందని... కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు గుసగుసలాడుకుంటున్నారు... ఈ వార్డును ఎలాగైనా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని.. పరువు నిలబెట్టుకోవాలని... ప్రతిష్టాత్మకంగా... కాంగ్రెస్ క్యాడర్ మొత్తం.. రంగంలోకి దిగడం కోసం మెరుపు...

**పుర ప్రముఖుల్లో జోరుగా చర్చ**

ఏ పార్టీ అధికారంలో ఉన్న... ప్రభుత్వం ఏదైనా...నాయకులకు, అధికారులకు. అడ్డం పెట్టుకొని.. సదరు గుత్తేదారుడు.. వందల కోట్ల కాంట్రాక్టులు చేసి.. అధికారుల చేతికి..లక్షలాది రూపాయలను మామూళ్ల రూపంలో అప్పగిస్తూ.. అభివృద్ధి పనుల పేరిట అక్రమాలకు జరిగాయని ఆరోపణలు..గుప్పుమంటున్నాయి. దీంతో. కోట్లాది రూపాయలకు.. సంపాదించాడనే.. చర్చ నడుస్తోంది.. అంతేకాకుండా... సదరు కాంట్రాక్టర్ ... ఏకంగా రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టాడు... షాడో గా చలామణి.. అవ్వాలని వ్యూహరచనతో... అధికార పార్టీ నుండి పదవి దక్కించుకొని ఎలాగైనా.. షాడో గా చలామణి అవుతూ.... వేలకోట్ల కాంట్రాక్టు నిర్మాణ పనులు... రాజకీయ అండదండలతో చేజిక్కించుకొని.. మరింతగా డబ్బులు దండుకోవాలని ప్రయత్నం... ఈ రాజకీయ ప్రస్థానం వెనుక లేకపోలేదని... కొందరు రాజకీయ విశ్లేషకులు... సైతం అభిప్రాయపడుతున్నారు..

**ఈ వార్డులో కాంగ్రెస్ పార్టీకి గెలుపు సాధ్యమేనా..?**

ఈ వార్డులో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే సూర్యాపేట మున్సిపల్ పురపీఠం దక్కుతుందనే ప్రచారం జరుగుతున్న... నేపథ్యంలో... ఈ వార్డుని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన ప్రతిపక్ష గులాబీ పార్టీ ఎలాగైనా ఈ వార్డులో విజయం సాధించాలని గులాబీ పార్టీ క్యాడర్ సైతం తీవ్రంగా శ్రమిస్తుంది... ఇక్కడ పోటీలో ఉన్న అభ్యర్థి వార్డులో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం గులాబీ పార్టీకి కలిసి వచ్చే అంశంగా మారింది.. దీంతో ఎలాగైనా ఈ వార్డును కైవసం చేసుకోవాలని కృతనిచ్చేయంతో వ్యూహాలు రచిస్తుంది.

**హస్తం రెబల్ అభ్యర్థి విజయంపై ధీమా..?**

కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థికి చివరి నిమిషంలో పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో రెబల్ అభ్యర్థిగా బరిలో నిలవడం జరిగింది.. ఈ వార్డులో గత 30 ఏళ్లుగా.. సుపరిచితుడుగా.. వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సతీమణి ప్రముఖ న్యాయవాది.. కావడం అదన బలం..ఈ నేపథ్యంలో గతంలో కౌన్సిలర్ గా అభివృద్ధి చేసిన అనుభవంతో పాటు... ఈ వార్డు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు.. తనను గెలిపిస్తాయని ధీమాతో... ప్రచారం నిర్వహిస్తోంది..

**కమలానికి కలిసొచ్చేనా..?**

ఇదే వార్డులో భారతీయ జనతా పార్టీ నుండి.. కార్గిల్ వీరుడు లాన్స్ నాయక్ గోపయ్య చారి కూతురు పోటీ చేస్తూ తనదైన శైలిలో బిజెపి నుండి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ వస్తుంది.. ఈ వార్డు ప్రజలు తనని ఎలాగైనా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్**



**జగిత్యాల, ఫిబ్రవరి 06(మనం ప్రతినిధి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆర్వోలకు, ఏఆర్వోలకు, కౌంటింగ్ అధికారులు,సూపర్వైజర్స్, అసిస్టెంట్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ చాలా ముఖ్యమైన అంశమని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి అధికారి ప్రతి చిన్న అంశాన్ని మరియు వారికి కలిగే సందేహాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి అన్నింటిపైన పూర్తి స్థాయిలో అవగాహనా పొందాలన్నారు. ట్రైనింగ్ హల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాలని అన్నారు. అలాగే కౌంటింగ్ రోజున కౌంటింగ్ అధికారులు కౌంటింగ్ కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, టి వో టి లు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బాధలు పట్టించుకోండి



**జగిత్యాల ఫిబ్రవరి 06 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఉమ్మడి రేచపల్లి గ్రామంలో తక్షణమే అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ బాస మహేష్ జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించానని తెలిపారు. నాలుగు గ్రామపంచాయతీలతో కూడిన ఉమ్మడి రేచపల్లిలో 10 వేల మందికి పైగా జనాభా, 5 వేల ఎకరాలకు మించిన సాగుభూములు ఉన్నప్పటికీ, ఇప్పటికీ కనీస వ్యవసాయ మౌలిక సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందకపోవడం, సాంకేతిక మార్గదర్శక లోపం, వ్యవసాయ యంత్రాల కొరత కారణంగా రైతులు అధిక ఖర్చులు భరించి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. రేచపల్లిలో అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఒకే కేంద్రంలో అన్ని వ్యవసాయ ఇన్పుట్స్, శిక్షణ, యంత్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని మహేష్ అన్నారు. రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రేచపల్లిని అగ్రికల్చర్ క్లస్టర్గా ప్రకటించి తక్షణ చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖను కోరానని తెలిపారు.

# సీఎం బందోబస్తు ఇంచార్జిగా జిల్లా ఎస్పీ



- **కొడవటంచ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్**

**ములుగు, ఫిబ్రవరి 6(మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపాలపల్లి పర్యటనలో భాగంగా కొడవటంచ గ్రామం, రేగొండ మండలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సందర్శన సందర్భంగా జిల్లా ఎస్పీకి బాధ్యతలు అప్పగించగా శుక్రవారం ఎస్పి ముందస్తుగానే స్వయంగా వెళ్లి బందోబస్తు చర్యలను చేపట్టారు. ఆలయ ప్రాంగణం, హెలీప్యాడ్, ఎన్రూట్ మార్గాలు, బైక్ పేట్రోలింగ్, ఆలయ యాక్సెస్ కంట్రోల్, ఆలయ గెస్ట్ హౌస్, పార్కింగ్ ప్రాంతాలు తదితర కీలక ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై స్థానిక అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సురక్షితంగా, సజావుగా జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ విభాగం అప్రమత్తంగా విధులు నిర్వహించేలా బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఘనపూర్ సిఐ కరుణాకర్, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

- **జిల్లా అశోక్ కుమార్**



**జగిత్యాల, ఫిబ్రవరి 06 (మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ ఎన్నికలు ఉన్న పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠిన అమలు, పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, క్రిటికల్ మరియు సున్నిత ప్రాంతాల పర్యవేక్షణ, పోలింగ్ రోజు తీసుకోవలసిన ముందస్తు భద్రతా చర్యలు, అలాగే ఓట్ల లెక్కింపు జరిగే కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లావ్యాప్తంగా 5 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 136 వార్డులకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించబడనున్నాయని, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.అక్రమ మద్యం, నగదు, ఉచితాల పంపిణీ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, స్ట్రజ్ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ మున్సిపల్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ బందోబస్తు వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, అదనపు బలగాల మోహరింపు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, సురేష్, కరుణాకర్, రామ్ నరసింహ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, అలాగే ఎస్.ఐలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్‌వారి మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ

- **రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులు**
- **టెన్త్ టాపర్స్‌కు శ్రీరామ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం**
- **కష్టపడి చదవండి.... నగదు బహుమతి పొందండి**
- **మీ చదువే మీ బంగారు భవితకు బాట**
- **భీమా చేయండి.... ధీమాగా ఉండండి**
- **ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 6(మనం న్యూస్):** కష్టపడి చదవండి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి లక్షల రూపాయల బహుమతిని గెలుచుకోండని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రైతు సంఘం కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మరియు సూర్యాపేట డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య లతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో 10 వ,తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న చదువుకో తెలంగాణ మిషన్ పదోతరగతి పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి చదువుపై మరింత శ్రద్ధ పెరిగేలా ప్రోత్సహించి వారు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా మార్గనిర్దేశం చేసే గొప్ప కార్యక్రమాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తలపెట్టిందని విద్యార్థుల పట్ల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తలపెట్టిన గొప్ప యజ్ఞం విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర, నియోజకవర్గ, మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతిని ప్రోత్సహకంగా అందివ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని పొందిన వారికి ఐదు లక్షల రూపాయల నగదు, రెండవ స్థానం పొందిన వారికి 3 లక్షల నగదు, జిల్లా టాపర్ గా నిలిచిన వారికి 2 లక్షల నగదు, నియోజకవర్గస్థాయిలో టాపర్ గా నిలిచిన వారికి ఒక లక్ష బహుమతిని మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన వారికి పదివేల నగదు బహుమతిని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున అందివనున్నారని తెలియజేశారు కావున మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు ఈ మంచి సదవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఇది వర్తిస్తుందని తెలియజేశారు .విద్యార్థులు కేవలం నగదు కోసమే కాకుండా తమ తల్లిదండ్రుల ఆశయాలను, ఉపాధ్యాయుల లక్ష్యాలను, ఆలోచనలను, సూచనలను పాటిస్తూ ఉన్నత మార్కులు పొందే దిశగా విద్యార్థులంతా తమ తమ లక్ష్యాలను నిర్దోషించుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి కుటుంబానికి జీవిత బీమా తప్పనిసరి అని బీమా చేసిన ప్రతి వ్యక్తి ధీమాగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ బందెల భరత్ కుమార్, తుంగతుర్తి మండల ఎగ్జిక్యూటివ్ గంట మహేందర్, తుంగతుర్తి డెవలప్మెంట్ ఆఫీసర్ తొట్ల మంజుల సుధాకర్, సేల్స్ ఆఫీసర్స్ చిర్ర నరేష్, గోపగాని లింగమూర్తి, బింగి వెంకటేశ్వర్లు, పులుసు కల్పన సుధాకర్, పొదిల వీరన్న, గుండ గాని లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

# బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

- చెంచు సంప్రదాయాలతో బౌరపూర్ జాతర ఘనంగా నిర్వహించాలి
- ఈ నెల ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర షురూ
- నల్లమల్ల బౌరాపూర్ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- భక్తుల ఏర్పాట్లకు అన్నిసంసిద్ధం
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**ఉమ్మడి మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6 (మనం బ్యూరో)**: నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని అప్పాపూర్ గ్రామపంచాయతీలో నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో బౌరాపూర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,.. చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అధికారికంగా ప్రభుత్వ లాంఛనాలతో అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ. తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పాపూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో పర్యటించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**జగిత్యాల, ఫిబ్రవరి 06(మనం ప్రతినిధి)**: పట్టణంలోని 1, 2, 26 వార్డులు మరియు ఇతర ప్రాంతాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ పర్యటించారు. విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన అనధికార ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు. పబ్లిక్ ప్రాపర్టీపై ఉన్న ప్రచార సామగ్రిని మునిసిపల్ సిబ్బందితో తొలగింపజేశారు. పబ్లిక్ స్థలాల్లో ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఉన్న ప్రచారాలను గుర్తించారు. ప్రచార ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

# కాంగ్రెస్ మోసానికి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6(మనం ప్రతినిధి)**: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే వారి ప్రజా వ్యతిరేక విధానాలకు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యానికి, వారు చేసిన 420 వాగ్దానాల మోసానికి మద్దతు ఇవ్వడమేనని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మొండి వైఖరిని వీడాలంటే, ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో పర్యటించిన కేటీఆర్, ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని ఇప్పుడే అడ్డుకోకపోతే, ఆ పార్టీ మరింత రెచ్చిపోయి ప్రజలను పీడిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే అవినీతి, అక్రమాలు, స్కాములతో ఆ పార్టీ ప్రతిష్ట మసకబారిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా, భారతీయ జనతా పార్టీపై కూడా ఆయన మండిపడుతూ, బీజేపీకి ఓటు వేయడం అంటే అది వృథా చేయడమేనని, మీ ఓటు మోరిలో వేసినట్లే అన్నారు. ఆ పార్టీ కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కులమతాల పేరుతో ఓట్లు వేయించుకొని, ఒట్టు పెట్టించుకుని పదవులు పొంది మాయమవుతుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్పై విమర్శలు చేస్తూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు లేదా తెలంగాణ రాష్ట్రానికి ఆయన సాధించిందేమీ లేదని కేటీఆర్ అన్నారు. గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని, సిరిసిల్ల నేతన్నలు ఎంతో కాలంగా కోరుతున్న మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తీసుకువచ్చే శక్తి ఆ పార్టీకి లేదని విమర్శించారు. బీజేపీ కేవలం కులమత రాజకీయాలకే పరిమితమైందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలను మోసం చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు 2500 రూపాయలు మరియు 400 రూపాయల పెన్షన్ వంటి హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరల తయారీని రద్దు చేసి నేతన్నల ఉపాధిని దెబ్బతీశారని, నేతన్నలను అవమానపరిచేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. నేతన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వారిని కండోమ్స్ అమ్ముకోండిపాపడాలు అమ్ముకోండి అంటూ నీచమైన మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నేతలకు చెప్పుతో కొట్టినట్లు ఎన్నికల్లో సమాధానం చెప్పాలన్నారు. చివరగా, సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తానని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, కాంగ్రెస్కు ఓటు వేస్తే జిల్లా ఉనికికే ప్రమాదమని కేటీఆర్ హెచ్చరించారు. మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు బడ్జెట్లో భారీ కేటాయింపులు చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చే కొద్దిపాటి డబ్బులకు లోబడకుండా, మన సొంత పార్టీ అయిన భారత రాష్ట్ర సమితిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి సభ్యురాలికి రుణం అందజేయాలి



- స్త్రీనిధి సంస్థ ఎండి విద్యాసాగర్

**ములుగు,ఫిబ్రవరి 6మనం ప్రతినిధి**: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శ్రీనిధి మరియు సెర్ప్ సిబ్బందికి సమన్వయ, సమీక్ష సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి స్త్రీ నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ శ్రీనిధి సంస్థ ఏర్పాటుకు గల కారణాలు దాని ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది, జిల్లాలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి సభ్యురాలికి రుణాలు అందజేయాలని, బకాయిపడిన సంఘ సభ్యుల నుండి బకాయిల వసూలు చేయాలని, సంఘ సభ్యులు మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడకుండా చూడాలని చెప్పడం జరిగినది. అదేవిధంగా స్త్రీ నిధి నుండి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 22 కోట్ల లక్ష్యంలో 12 కోట్లు రుణ వితరణ చేయడం జరిగినది ఇంకా చేయవలసినది ఈ నెల చివరిలోగా రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని మరియు జిల్లా రికవరీ 90 శాతం కు తీసుకురావాలని కోరడం జరిగినది. మేడారం జాతరలో భాగంగా ప్రత్యేక జీవన ఉపాధిలను గుర్తించి వారికి సరైన సమయంలో రుణ సౌకర్యం కల్పించి వారి ఆదాయ అభివృద్ధికి ప్రత్యేక రుణాలు అందజేసినందుకు సిబ్బంది అందరిని అభినందించడం జరిగినది భవిష్యత్తులో మరిన్ని కొత్త జీవనోపాధులను గుర్తించి వారికి అవసరమాగు నిధులను సమకూర్చాలని శ్రీనిధి నుండి కూడా ప్రత్యేక రుణ సదుపాయాలను సమకూరుస్తామని ఈ సమావేశంలో చెప్పడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు మాట్లాడుతూ శ్రీనిధి సంస్థ ద్వారా ఇప్పటివరకు జిల్లాలో వివిధ జీవనోపాదులకు రుణాలు మంజూరు చేయడం జరిగినదని, బకాయి ఉన్న సంఘ సభ్యుల నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి బకాయి లేకుండా పూర్తిస్థాయిలో రికవరీ అయ్యేలా చూడాలని , జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అదేవిధంగా అదనంగా ఇంకా రుణాలను మంజూరు చేస్తామని ప్రత్యేక జీవనోపాదులను గుర్తించి వాటికి రుణ సదుపాయాలను అందజేస్తామని ప్రస్తుత సంవత్సర లక్ష్యాలను ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేయాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏవైతే లక్ష్యాలు ఉన్నాయో అన్నింటిని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని హామీ ఇస్తూ సెర్ప్, శ్రీనిధి సిబ్బందినీ ఆదేశించారు.అడిషనల్ డిఆర్డిఓ గొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా శ్రీనిధి ఎండి ఆదేశాలను ఖచ్చితంగా నిర్మిత సమయంలో పూర్తి చేస్తామని సిబ్బంది అందరి సమన్వయంతో కావలసిన సమావేశాలు ఏర్పాటు చేసి లక్ష్యాలను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అదనపు గ్రామీణభివృధి అధికారి గొట్టె శ్రీనివాస్, శ్రీనిధి జోనల్ మేనేజర్ రవికుమార్, ఆర్ఎం అశోక్, డిపిఎమ్స్ గడ్డం శ్రీనివాస్, రాజు, దేవానంద్, ఏపీఎమ్స్ సీసీలు అందరూ హాజరు అవ్వడం జరిగినది .

## మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**వేములవాడ,ఫిబ్రవరి 6(మనం న్యూస్)**: ఫిబ్రవరి 14, 15,16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు,పార్కింగ్ సదుపాయాలు,క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి తదితర అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్లో చేరిన మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్

**ములుగు,ఫిబ్రవరి 6మనం ప్రతినిధి** : జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు ములుగు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రి సీతక్క వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ములుగు పట్టణంలో మంత్రి సీతక్క చొరవతో జరిగిన అభివృద్ధి పనులు చూసి భవిష్యత్తులో ములుగు పట్టణ అభివృద్ధి సహకరిస్తూ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాని అన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో మంత్రి సీతక్క సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 నాటికి ఇందిరమ్మ ఇళ్ళ బేస్ మెంట్ లు పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ఫిబ్రవరి 06 (మనం ప్రతినిధి)**: ఫిబ్రవరి 28 నాటికి ఇందిరమ్మ ఇళ్ళ బేస్ మెంట్ లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి , డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ఆర్‌బీ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇతర శాఖల ద్వారా పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసుకొని హౌసింగ్ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం రెండు శాఖల అధికారులు కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి వివరాలను ఫిబ్రవరి 13 లోపు పీడీ హౌసింగ్ కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బేస్ మెంట్ లు నిర్మాణం చేయని ఇందిరమ్మ ఇండ్లను ఫిబ్రవరి 28 నాటికి రద్దు చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నరేగా క్రింద 90 రోజుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఇందిరమ్మ ఇండ్ల పనులు నరేగా క్రింద నమోదు అయ్యేలా సంబంధిత ఎంపీడీవో, ఇతర మండల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేసిన వాటికి పేమెంట్ లు పూర్తి చేయాలని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఈ ఈ ఆర్ బి భావ్ సింగ్, ఎస్.ఈ.గంగాధర్, ఈ ఈ. శంకరయ్య,సంబంధిత హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండబెట్ల గ్రామాన్ని సుందరవణంగా తీర్చిదిద్దుతా

- డబ్బులు కాదు వ్యక్తిని చూడండి
- డబల్ ఇంజన్ సర్కార్ లో అభివృద్ధి సాధ్యం
- ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించండి
- ఒకటో వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్






**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫిబ్రవరి 6 (మనం బ్యూరో)**: మున్సిపల్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ఎండబెట్ల గ్రామం ఒకటో వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వంగ శ్రీనాథ్ గౌడ్ గెలుపు కోసం వార్డు ప్రజలు ప్రచార జోరులో ప్రతి గడప గడప తిరుగుతూ స్పీడును పెంచారు. శుక్రవారం ఒకటో వార్డులో బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఉన్న వంగ శ్రీనాథ్ గౌడ్కు వార్డు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. గతంలో వంగ శ్రీనాథ్ గౌడ్ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యల పట్ల నిలబడి వ్యక్తి వెంట మేమంత ఉంటామని వార్డు ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రజలు ఆశీర్వదించి తమ ఓటు హక్కును వినియోగించుకుని కమలం గుర్తుపైన ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నా వార్డు ప్రజలకు నేనెప్పుడూ ఒక ప్రజాసేవకుడిగా ప్రజల ముందు ఉండి పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా మా వార్డులో అక్కడక్కడ సిసి రోడ్ల నిర్మాణ ఏర్పాట్ల కోసం పనిచేసే పూర్తి చేస్తానన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, తదితర మౌలిక వసతుల పైన ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గ్రామ సమీపంలో ఉన్న తోల్లకుంట బావిని శుభ్రం చేసి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటానన్నారు. నిరుద్యోగ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతానాన్ని తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వాడు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ప్రజలు ఎక్కడ కూడా డబ్బుకు ప్రలోభనికి గురికాకుండా మంచి వ్యక్తికి ఓటేసి గెలిపించాలన్నారు. రోజురోజుకు ఒకటో వార్డులో వంగ శ్రీనాథ్ గౌడ్ కు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారు.

ఆయన సేవ కార్యక్రమాలను చూసి వార్డు తనతోటే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందనే ఆత్మవిశ్వాసంతో ఆయనతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. డబల్ ఇంజన్ సర్కార్ తోనే అన్ని సాధ్యం అవుతావని కౌన్సిలర్ అభ్యర్థి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు వార్డు ప్రజలు యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వరల్డ్ ఛాంపియన్స్‌గా భారత్



అండర్-19 ప్రపంచకప్ 2026 విజేతగా భారత్ నిలిచింది. జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లండ్ ను 100 పరుగుల తేడాతో ఓడించిన యువ భారత్.. ఆరో వరల్డ్ కప్ టైటిల్ ను సొంతం చేసుకుంది. ఈ తుది పోరులో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోర్ సాధించింది.

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ టోర్నీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. 14 ఏళ్ల వైభవ్ తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. కేవలం 80 బంతుల్లో 175 పరుగులు (15 ఫోర్లు, 15 సిక్సర్లు) చేసి ఫైనల్ మ్యాచ్ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. అతడితో పాటు కెప్టెన్ అయూశ్ మాత్రే(53), కనిష్క్ చౌహాన్ (37) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ మింటో మూడు వికెట్లు పడగొట్టగా.. సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు సాధించారు.

**ఫాల్కనర్ వీరోచిత పోరాటం..**

అనంతరం భారీ లక్ష్య చేధించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో కాలేబ్ ఫాల్కనర్ వీరోచిత పోరాటం కనబరిచాడు. ఓవైపు క్రమం తప్పకొండా వికెట్లు పడుతున్నప్పటికి ఫాల్కనర్ మాత్రం తన ప్రయత్నం ఆపలేదు. ఫాల్కనర్ బంతుల్లో 115 పరుగులు చేసి చివరి వికెట్ గా వెనుదిరిగాడు.

అతడితో పాటు బెన్ డాకిన్స్ (66),థామస్ రెవ్(31) తమ వంతు ప్రయత్నం చేశారు. మిగితా బ్యాటర్లు మొత్తం దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబరీష్ మూడు వికెట్లు పడగొట్టగా.. కనిష్క్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ తలా రెండు వికెట్లు సాధించారు. ఫైనల్లో భారీ సెంచరీతో చెలరేగిన వైభవ్ ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్గా నిలిచాడు.

# హర్షిత్ రాణా పొట్టి ప్రపంచకప్‌నకు దూరం!

భారత పేసర్ హర్షిత్ రాణా గాయం కారణంగా టీ20 వరల్ కప్ 2026 నుంచి వైదొలిగినట్లు సమాచారం. బుధవారం దక్షిణాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ లో హర్షిత్ మైదానాన్ని వీడాడు. అతడు ఆ మ్యాచ్ లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ వేసి 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్పు ఆపాడు. మోకాలి నొప్పితో బాధపడ్డట్లు కనిపించాడు.

అతడి కుడి మోకాలి జాయింట్ లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు సమాచారం. డాక్టర్ల సూచన మేరకు హర్షిత్ రాణా మెగాటోర్నీ నుంచి వైదొలిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే టీమ్ఇండియా కూర్పులో మార్పులు చేర్పులు జరిగే అవకాశముంది. ఈ విషయాన్ని పొట్టి ప్రపంచకప్ నకు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు.

'హర్షిత్ రాణా ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజు తెలిసింది. ఒక వేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే, అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లు ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది' అని సూర్య అన్నాడు.



# విజయ్‌కు మద్రాసు హైకోర్టులో చుక్కెదురు

మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్ ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

అందుకే జరిమానా..

2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్ను దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు.





# యాక్షన్‌తో అదరగొట్టనున్న మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'డ్రాగన్' శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ చిత్ర నెక్స్ట్ షెడ్యూల్ జోర్డాన్ లో షూటింగ్ జరుపుకోనుంది. దీనికోసం చిత్ర యూనిట్ ఇప్పటికే అక్కడ లొకేషన్స్ ఫైనల్ చేశారు. ఫిబ్రవరి నెలలో జరగబోయే ఈ షెడ్యూల్లో ఎన్టీఆర్ పై మూడు అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్ లను చిత్రీకరించడానికి ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నాడు.




ఈ సినిమాలో తారక్ ను మరింత పవర్ ఫుల్ గా చూపించేందుకు ప్రశాంత్ నీల్ రెడీ అవుతున్నాడు. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ బాడీ లాంగ్వేజ్ మరియు ఫిజిక్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జోర్డాన్ షెడ్యూల్ లో చిత్రీకరించబోయే యాక్షన్ సీక్వెన్స్ లు సినిమాకే హైలైట్ గా ఉండనున్నాయట.

ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. మలయాళ నటుడు టోవినో థామస్ కూడా ఈ ప్రాజెక్టు లో భాగమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆరట్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# కిరణ్ అబ్బవరం క్రేజీ సీక్వెల్ చిత్రం.. మార్పు ఖాయమా..?



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన సస్పెన్స్ థ్రిల్లర్ 'క' (ఓఅ) సీక్వెల్ కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. 2024 దీపావళి కానుకగా విడుదలై రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఈ చిత్రం, వరుస ఫ్లాపుల్లో ఉన్న కిరణ్ కు సాలిడ్ హిట్ ఇచ్చింది. అయితే, ఈ సినిమా రెండో భాగంలో కిరణ్ అబ్బవరం నటిస్తాడా లేదా అనే దానిపై ప్రస్తుతం అయోమయం నెలకొంది.

ఈ చిత్ర నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి ఇటీవల తన తాజా చిత్రం 'శ్రీ చిదంబరం గారు' ప్రమోషన్స్ లో భాగంగా 'క' సీక్వెల్ గురించి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. 'క-2' చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నామని, దీనికి కూడా సుజీత్-సందీప్ ద్వయమే దర్శకత్వం వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. అయితే, హీరో విషయంలో మాత్రం దర్శకులే తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొంటూ, కథ డిమాండ్ చేస్తే హీరో మారే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. ఇది కిరణ్ అబ్బవరం అభిమానులను కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

ప్రస్తుతం ఈ సీక్వెల్ కు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొదటి భాగం ముగింపులోనే సీక్వెల్ కు సంబంధించిన హింట్ ఇచ్చినప్పటికీ, అది అదే పాత్ర యొక్క కొనసాగింపా లేక సరికొత్త ప్లాట్ తో రాబోతుందా అనేది తెలియాల్సి ఉంది. కిరణ్ అబ్బవరం ఈ ప్రాజెక్టులో కొనసాగుతారా లేదా అన్న దానిపై స్పష్టత రావాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# నోరా ఫతేహికి

## ఆ విషయంలో కలిసిరాని లక్!

నోరా ఫతేహి ఐటం సాంగ్ స్పెషలిస్ట్. దిల్‌బర్ సాంగ్ తో సెన్సేషన్ సృష్టించింది. శరీరాన్ని రబ్బర్ లా సాగదీస్తూ, విల్లులా వంచుతూ స్టెప్పులేయడంలో ఆమె దిట్ట. తన ఎనర్జీకి, అందానికి చాలామంది ఫ్యాన్స్ ఉన్నారు. నేడు (ఫిబ్రవరి 6న) ఆమె 34వ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమె గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

**కెరీర్**

నోరా ఫతేహి కెనడా నటి. కెనడాలోని టోర్నటోలో పుట్టిపెరగడంతోపాటు అక్కడే చదువుకుంది. రోర్ (2014) సినిమాతో నటిగా బాలీవుడ్ లో అడుగుపెట్టింది. ఆ మరుసటి ఏడాది టెంపర్ సినిమాలో ఇట్టాగే రెచ్చిపోదాం పిల్లా.. అనే ప్రత్యేక పాటలో అదరగొట్టింది. అక్కడినుంచే తన ఐటం సాంగ్స్ జర్నీ మొదలైంది. బాహుబలి మూవీలో 'మనోహరి..' అంటూ ప్రభాస్ ను చుట్టుముట్టేసే సాంగ్ తో మరింత ఆదరణ పొందింది.

**నటిగా కలిసిరాని అదృష్టం**

తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ, మలయాళ భాషల్లోనూ ఐటం సాంగ్స్ చేసింది. అయితే తనకు నటిగా కనిపించాలన్న కోరిక ఎక్కువ. అలా రెండేళ్లుగా ఐటం సాంగ్స్ పై ఫోకస్ తగ్గించేసి యాక్ట్రెస్ గా సినిమాలు చేస్తోంది. తెలుగులో మట్కా సినిమా చేయగా ఇది అట్టర్ ఫ్లాప్ అయింది. ఇక్కడే కాదు హిందీలోనూ తను నటించిన సినిమాలు పెద్దగా విజయవంతం కాకపోవడంతో నటిగా బ్రేక్ రావడం లేదు. దీంతో మళ్లీ గతేడాది చివర్లో థామా మూవీలో స్పెషల్ సాంగ్ లో కాలు కదిపింది.

**బిగ్ బాస్ షోలోనూ..**

నోరా డ్యాన్సర్, నటి మాత్రమే కాదు, సింగర్ కూడా! ప్రస్తుతం నోరా ఫతేహి.. కన్నడలో కేడీ: ద డెవిల్, తమిళంలో కాంచన 4 సినిమాలు చేస్తోంది. మరి వీటితోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలి! నోరా ఫతేహి.. హిందీ బిగ్బాస్ 9వ సీజన్ లోనూ పార్టిసిపేట్ చేసింది. డ్యాన్స్ ఐకాన్ గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ జలక్ దిక్లాజా 9వ సీజన్ లో కంటెస్టెంట్ గా అడుగుపెట్టింది. ఆ తర్వాత ఇదే షోకి జడ్జిగా వ్యవహరించడం విశేషం.

# బాలీవుడ్‌లో 90శాతం పెళ్లిళ్లు ఫేక్.. 'హిట్3' విలన్ ఆసక్తికర వ్యాఖ్యలు

బాలీవుడ్ లో 90శాతం పెళ్లిళ్లు ఫేక్ అని అంటున్నారు నటుడు ప్రతీక్ స్మిత పాటిల్. నటుడు రాజ్ బబ్బర్ తనయుడిగా ఇండస్ట్రీలోకి వచ్చినా.. కుటుంబంలో నెలకొన్న సమస్యల కారణంగా తండ్రికి దూరంగా ఉంటున్నారు. గతేడాది ప్రియా బెనర్జీతో ప్రతీక్ వివాహం జరిగినా తండ్రిని ఆహ్వానించలేదు. తాజాగా సతీమణితో కలిసి ప్రతీక్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలీవుడ్ లో బంధాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

''ప్రజలకు చాలా వరకూ వాస్తవాలు తెలియవు. ఇండస్ట్రీలో ఉన్న కొంతమందికే అవి తెలుస్తాయి. కానీ, ఏదో ఒక రోజు అందరికీ నిజం తెలిసి తీరుతుంది. అది ఓ కథ, పుస్తకం, ఇంటర్వ్యూ, లేదా సినిమాగా రావచ్చు'' అని అన్నారు. తమ పెళ్లికి ముందు జీవితం ఎన్నో పరీక్షలు పెట్టిందని ప్రియా బెనర్జీ అన్నారు. ఎవరి స్థాయికి తగినట్లు వారికి సమస్యలు ఎదురవుతూ ఉంటాయన్నారు. అలా వచ్చిన ప్రతి సమస్యకు స్పందించాల్సిన అవసరం లేదని.. ఆ సమయంలో ఒకరికి ఒకరు తోడుగా ఉన్నామని తెలిపారు.

''బాలీవుడ్ లో 90శాతం వివాహ బంధాలు ముసుగుతోనే ఉంటాయి. మేము ఇండస్ట్రీలో ఉన్నాం కాబట్టి మాకు తెలుసు. పెళ్లయిన వాళ్లే.. 'రాత్రి అయిపోతే, విషయం అయిపోయినట్టే' అంటున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఒకరినొకరు మోసగించుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. అది ఒక్కరితో ఆగడం లేదు. మన సంస్కృతి గొప్పది. కానీ, ఇక్కడ (బాలీవుడ్) చాలా మంది పెళ్లిని ఒక జోక్ లా చూస్తున్నారు'' అంటూ అటు ప్రతీక్, ఇటు ప్రియా బెనర్జీ చెప్పుకొచ్చారు. ప్రతీక్ 'బచన్ పాండే,' 'సికిందర్' సహా పలు బాలీవుడ్ చిత్రాల్లో నటించారు. తెలుగులో నాని నటించిన 'హిట్3'లో విలన్గా చేశారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.